

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
12 పేజీలు మంగళవారం 28 నవంబర్ 2023 www.navatelangana.com

చట్టసభలో ఎర్రజెండా అవసరం



- పోరాట వారసత్వాన్ని నిలబెట్టాలి
- మిర్యాలగూడలో రంగన్న గెలుపు అనివార్యం
- రోడ్ షోలో సీపీఐ(ఎం) అగ్ర నేత సీతారాం ఏచూరి



నవతెలంగాణ- మిర్యాలగూడ

చట్టసభలో ఎర్రజెండా నాయకుల అవసరం ఏర్పడిందని, ప్రజలందరూ ఎర్రజెండా నాయకులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ అశేష జనవాహిని మధ్య సాగింది. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి వేలాదిమందితో రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు లేని చట్టసభలు బోసిపోతున్నాయన్నారు. ప్రజా సమస్యలపై ప్రస్తావించే నాయకులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు పైరవీలు మోజులో అధికార, ప్రతిపక్ష ప్రతినిధులు పడి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. పేద వర్గాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వాటి పరిష్కారం కోసం పాలకులు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. దాని ఫలితంగా పేదరికం మరింతగా పెరిగి ఎక్కువ మంది ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం పోరాడే నాయకులు అవసరం ఉందని, ఎన్నికల్లో పోరాడే అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడలో జూలకంటి రంగన్న గెలుపు అనివార్యమని ప్రజలందరూ ఆలోచించి రంగన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీ అందరి కోసం రంగన్న ▸ మిగతా 7లో...



ప్రజా సమస్యలపై కొట్లాడేది ఎర్ర జెండానే

- సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలి
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య నల్లగొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షో

12లో..



నేటితో... ప్రచారానికి తెర!



- సాయంత్రం 5 తర్వాత ప్రచారం బంద్
- మూగబోనున్న మైకులు, సభలు
- చివరిగా అభ్యర్థుల సుడిగాలి పర్యటనలు
- తెరపై రానున్న ప్రలోభాల పర్వం
- 30న పోలింగ్ ...3 న కౌంటింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ -మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటి సాయంత్రంతో తెరపడనుంది. ఈనెల 3న విడుదలైన నోటిఫికేషన్ 15వ తేదీ నాటికి నామినేషన్ గడువు ముగిసింది. 16 నుంచి ప్రారంభమైన ప్రచారాలు 16 రోజులపాటు ముమ్మరంగా సాగాయి. పోటీ చేసే అభ్యర్థులు నియోజకవర్గం చేశారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ ,కాంగ్రెస్ సీపీఐ(ఎం), బీజేపీ అభ్యర్థులు పార్టీ అగ్ర నేతలతో ప్రచారం చేయించుకున్నారు. బహిరంగ సభలు సమావేశాలు రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి తమకే ఓటు వేయాలని ప్రజలను వేడుకున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలో రెండు మూడు సార్లు చుట్టేసి విస్తృత ప్రచారం చేశారు . వారి తరఫున వారి కుటుంబ సభ్యులు, భార్యలు, పిల్లలు కూడా ముమ్మర ప్రచారం చేశారు. బీఆర్ఎస్ తరఫున ▸ మిగతా 8లో...

నవతెలంగాణ
నల్లగొండ
మంగళవారం నవంబర్ 28, 2023 www.navatelangana.com



బీఆర్ఎస్, బీజేపీలకు ఓటేసి మోసపోవద్దు

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

అవకాశవాద బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేసి మోసపోవద్దని, పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలందించిన కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చల్మేడ గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మునుగోడు అభివృద్ధికి అడ్డుపడిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే మునుగోడు నియోజకవర్గానికి 570 కోట్ల నిధులు వచ్చినయి వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంక శంకర్, శ్రీరాములు, నరసింహ, చంద్రయ్య, ఎస్ యాదయ్య, జి వెంకటయ్య, లాలయ్య, గాదెపాక శరత్, భగత్, లక్ష్మణ్, రాము ఉన్నారు.

ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు

- కేంద్ర ఎన్నికల స్పెషల్ పోలీస్ అబ్జర్వర్లు విజయ్ సింగ్ మీనా, వినీత్ కన్నా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శాసన సభ సాధారణ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకొనేల తమ విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి కేంద్ర ఎన్నికల స్పెషల్ పోలీసు అబ్జర్వర్‌లు విజయ్ సింగ్‌మీనా, వినీత్ ఖన్నా సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల పోలీసు అబ్జర్వర్‌లు విజయ్ సింగ్ మీనా, వినీత్ ఖన్నా, జిల్లా ఎస్పి అపూర్వరావుతో కలిసి కేంద్ర పార మిలటరీ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌ల వద్ద శాంతి భద్రతలు భంగం కలగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క పోలింగ్



బూత్ దగ్గర పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, 144 సెక్షన్ విధించాలని అన్నారు. అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు అత్యవసర సమయంలో వినియోగించుకోనెలా సిబ్బంది ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా యస్.పి అపూర్వరావు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుటకు తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, జిల్లాలో ఉన్న వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసిన రూట్ మొబైల్స్ వివరాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను, కమ్యూనికేషన్ వివరాలు, కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు, పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్, ఇవిఎం యంత్రాల సెక్యూరిటీ తదితర ఏర్పాట్ల గురించి అధికారులకు వివరించారు.



సాయుధ బలగాలతో భారీ కవాతు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ బాలాగాలు, పోలీసు సిబ్బందితో పెద్దవూర ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో భారీ కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐరమేష్ మాట్లాడుతూ మండలంలో గేమ్యానాయక్, పులిచర్ల, పోతునూరు,నీమా నాయక్ తండా, పాల్తీ తండా, ఊరబావి తండా, ఉట్లపల్లి గ్రామాల్లో కూడా కేంద్ర బాలగాల సహకారంతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కేంద్ర సిఆర్‌పిఎఫ్ బాలగాలు పాల్గొన్నాయి.





బొజ్జ చిన్నవెంకులును గెలిపించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లాకమిటి సభ్యులు శంకరయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. కమ్యూనిస్టులను చట్టసభలకు పంపాలని కోరుతూ సోమవారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, బొంగుని చెరువు, పేరపల్లి గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అసైన్డ్ భూములను లాక్కొని కార్పోరేట్ రంగానికి కట్ట పెట్టవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలు మారి పోటీలు చేసే అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మెట్టు నరసింహ, పిట్టంపల్లి ఉప సర్పంచ్ శ మెట్టు పరమేష్, మెట్టు చంద్రయ్య, బాతరాజు గోపాల్, బాతరాజు లాల్, శివ, మెట్టు సాయిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డులో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీలు మారె నాయకులకు ఓట్లు వేసే కంటే, పేద ప్రజల హక్కుల కోసం అసెంబ్లీలో పోరాడిన నర్రా రాఘవరెడ్డి వారసుడు బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తా సుఖేందర్ రెడ్డి వాహనం తనిఖీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్



మిర్యాలగూడ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై, నల్గొండ వస్తుండగా సోమవారం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వాహనాన్ని తన కాన్వాయ్ వాహనాలను తిపర్తి మండల కేంద్రంలోని చెక్ పాయింట్ వద్ద ఆపి పోలీసులు తనిఖీలు చేశారు. శాసన మండలి ఛైర్మన్ హెూదాలో ఉన్నాసరే తన వాహనాన్ని చెక్ చేస్తున్న పోలీసులకు గుత్తా సుఖేందర్ రెడ్డి పూర్తి సహకారం అందించారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడేది ఒక ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ (ఎం)అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నిరుడు కృష్ణారెడ్డి కల్లూరి కంఠమయ ,కల్లూరి నరసింహ, తోటి కర్ణాకర్, తోటి యాదయ్య, నాగచారి, యాదగిరిరెడ్డి, పెద్దిరాములు, గోపాలు ఎల్లయ్య , ఈదయ్య, సుందరయ్య పాల్గొనారు.

కూసుకుంట్లను గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-చండూరు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వార్డు అధ్యక్షుడు భూతరాజు వెంకన్న మాట్లాడారు. ప్రస్తుతం నియోజకవర్గం అంతా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి కావాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కొన్యాల మల్లికార్జున్, అనీష్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

12 లీటర్ల మద్యం స్వాధీనం

నవతెలంగాణ-మర్రిగూడ



విశ్వసనీయ సమాచారం మేరకు మర్రిగూడ మండలం కొట్టాల గ్రామానికి చెందిన గంట అంజయ్య ఇంట్లో సోమవారం దాడులు నిర్వహించగా 12 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే.రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని ఏడు మండలాలలో 30ఏండ్లుగా జరగని అభివృద్ధి కార్యక్రమాలు తాను చేశానని ,ప్రజలు తనను ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాలుగున్నరేండ్లలో సుమారు రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టా మన్నారు. గ్రామాలలో లింకురోడ్లు ఇంటర్నల్ రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అదేవిధంగా గిరిజన పాఠశాల ఏర్పాటుతో పాటు నియోజకవర్గ పరిధిలో రూ.16 కోట్లతో మన ఊరు -మనబడి కార్యక్రమం కింద నూతన పాఠశాలలకు నిర్మాణం మౌలిక వసతులు చేపట్టామన్నారు.సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రైతులకు కావాల్సిన నీటివసతిని ఏర్పాటుచేశానన్నారు.గిరిజన గ్రామాలను తండాలుగా మార్చామన్నారు .గతంలో ఏ ప్రజాప్రతినిధి కూడా లేని విధంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారితో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులను తీసుకొని వచ్చి సమస్యలు లేకుండా చేశానన్నారు.



ప్రజల పక్షాన పోరాడే మల్లులక్ష్మీని గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కోటగోపి

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కోటగోపి కోరారు.మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో మల్లులక్ష్మీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట వారసత్వం కలిగిన మల్లులక్ష్మీని గెలిపిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య, శాఖా కార్యదర్శి వెంకటప్పయ్య, శాఖ నాయకులు మండల సైదులు, బత్తిని లక్ష్మీనర్సు, రామ్‌తిరుపయ్య పాల్గొన్నారు.



బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్,బీఎస్పీతో పాటు వివిధ పార్టీలలో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన బీసీ సంక్షేమసంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



రాష్ట్రంలో బీఆర్ఎస్ 24, కాంగ్రెస్ 23, బీజేపీ 35, మిగిలిన పార్టీలు బీసీల జనాభా దామాషా ప్రకారం టికెట్లను కేటా యించకుండా అవమానం చేశా యన్నారు.అరశాతం ఉన్న వాళ్లకు, ఐదు శాతం ఉన్న వాళ్లకు అత్యధిక సీట్లు కేటాయింపు జరిగిందని ఆరోపింఆరు. రాష్ట్రంలో ఎస్సీల,ఎస్టీల, మైనార్టీల, సీట్లు బోను, 85 నియోజకవర్గాలలో బీసీలు ఆధిపత్య కులాలకు దీటుగా నిలబడి ఢీ కొడుతున్నారని అన్నారు. ప్రతి నియోజవర్గంలోని బీసీకులాలు మన బీసీ బిడ్డను ఆదరించి అభ్యర్థులు ఏ పార్టీకి చెందిన జెండాల కతీతంగా పార్టీలకతీతంగా, గెలిపించుకోవాల్సిన బాధ్యత ఈరోజు బీసీ సమాజంపై ఉందన్నారు.ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు అధికమెజార్టీతో గెలిస్తే పార్లమెంట్, స్థానిక ఎన్నికలలో బడుగు, బలహీన వర్గాలకు బీసీలకు టికెట్లు ఇవ్వడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందు కొస్తాయన్నారు.బీసీ సమాజం బీసీలోని కులాలు అందరు కూడా మన నియోజకవర్గంలో నిలబడ్డ మన జాతి బిడ్డను గెలిపించి, అసెంబ్లీకి పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ బిడ్డకు ఉందన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎలిసోజు చంటిచారి, అంబటి మహేష్‌గౌడ్, పి.లక్ష్మయ్య, వంగరి బ్రహ్మం, శ్రీనివాస్‌గౌడ్, దుస్సా రామ్మూర్తి, తాళ్లపల్లి లింగయ్య, గౌడ్, మడిపల్లి అశోక్‌గౌడ్, తరుణ్‌చారి, దేవులపల్లి గణేష్, శీలం ఉపేందర్‌గౌడ్, ముద్దంగుల యాదగిరి, శ్రీకాంత్‌చారి పాల్గొన్నారు.

తుంగతుర్తిగడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-తిరుమలగిరి



రాజకీయాలలో 30 ఏండ్లకోసారి పెనుమార్పులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు, మేధావులు చెబుతూ ఉంటారు. ఊహించిన విధంగానే 2014లో తుంగతుర్తి నియోజకవర్గానికి అభివృద్ధి కారణజన్ముడుగా గాదరి కిషోర్‌కుమార్ వచ్చి కొత్త ట్రెండు మార్పుగా నిలిచారు.60 ఏండ్లలోజరగని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసి చూపించారని, తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయమని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి 9 ఏండ్లకాలంలోనే జరిగిందన్నారు. రూ.6500 కోట్ల నిధులతో చేసిన పనులు దాని నిరూపిస్తున్నాయన్నారు.వరుస విజయాలు సాధించిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన..ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. ప్రజల మనిషిని మరోసారి గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పోలీసుల వాహనాల తనిఖీ ముమ్మరం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోనూ హైవే రహదారులపై అర్వపల్లి ఎస్సైఅంజిరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని నిర్వహిస్తున్నారు. జనగం సూర్యాపేటలో దారి సిరంచతాన మంచర్ల రహదారికి ఇరువైపులా పోలీసులు మరింత తనిఖీ నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలోని తిమ్మా పురంలో నాగారం సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఙఈ కార్యక్రమంలో అర్వపల్లి ఎస్సై అంజిరెడ్డి ప్రసాద్ ఎస్ఐ సత్యనారాయణ పోలీసులు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని 7వార్డు జంగాలకాలనీ నుండి కాంగ్రెస్‌కు చెందిన 250 మంది నాయకులు తిరుమలగిరి పట్టణంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్,బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘు నందన్‌రెడ్డి, మాజీఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాదరి కిశోర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని ర్యాలీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి గెలుపు కోసం మాదిగలు, ఉపకులాలకు చెందిన వారు మండలకేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ ఆధ్వర్యంలో సోమవారం భారీర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎమ్ఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు భాషా, పొంగు సత్యం, గుడెపూరి ఉపేందర్, ఒగ్గు వీరయ్య, పిడమర్తి సతీష్, కత్తి సుజాత, నన్నెపంగమాధవి, శారద, సైదమ్మ, మంజుల, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కోదాడ,హుజూర్‌నగర్ అభ్యర్థులకే ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థులు మల్లులక్ష్మీ, మట్టిపల్లిసైదులుకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజా సమస్యలు విద్యార్థి యువజన సమస్యలపై గళం విప్పాలంటే శాసనసభలో సీపీఐ(ఎం) అభ్యర్థులు ఉండాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న మల్లు లక్ష్మి, మట్టిపల్లి సైదులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు.



విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటాల్లో వారూ భాగస్వాముల య్యారన్నారు.విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు విద్యార్థిలోకం బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, నాయకులు శ్రీమాన్, సుమన్, శ్రావణ్ ,సాయి, పవన్, గోపి, కోటేష్, శివ, సాయిరాం, ఉపేందర్, మహేష్, శ్రీను శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టాలి

- తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్లశ్రీరాములు

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి ఓటేసి పట్టం కట్టాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు కోరారు. సోమవారం మండలంలోని ఖాశీంపేట గ్రామంలో టీఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన జగదీశ్‌రెడ్డికే మా మద్దతు ఉంటుందన్నారు.60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో, పదేండ్లు పాలించిన కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేస్తామని, చెప్పి ఇచ్చిన మాటను విస్మరించాయన్నారు.ఈసమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్‌కుమార్,చివ్వెంల మండలఅధ్యక్షులు ఎడవెల్లి రాము,మండల ప్రధానకార్యదర్శి మామిడాలఈదయ్య, మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శ్యామ్,సిర్పంగి పరమేశ్, యాదాసు చిట్టిబాబు, అనిల్, శ్రవణ్, సంతు, సందీప్,దిలీప్, నవీన్, ఆకాష్, లింగరాజు,పవన్, ఎడవెల్లి శ్రావణి, సిర్పంగి నాగరాణి, మీసాల వసంత పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెంపటి, తుంగతుర్తి గ్రామాలకు చెందిన చిటుపాక సంధ్యారాణి, గుజ్జ నవ్య డిసెంబర్ 4, 5, 6వ తేదీలలో నిజామాబాద్‌లో జరిగే 70వ రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను ఆయా గ్రామాల క్రీడాకారులు అభినందించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ 70 వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ క్రీడాపోటీలకు తుంగతుర్తి మండలపరిధిలోని మన గ్రామాల నుండి ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు.విద్యతో పాటు క్రీడానుభవాన్ని పొందిన విద్యార్థిలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.తమ బిడ్డలు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం సంతోషంగా ఉందని వారి తల్లిదండ్రులు పేర్కొన్నారు.



మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు జన్మదిన వేడుకలు నివాసంలో అనంతగిరి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.నాయకులు చింతకుంట్ల.లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపుపాండురంగారావు, ముత్తినేని.సైదేశ్వరరావు,నంబూరి.సూర్యం, గుండపునేని. నాగేశ్వరరావు, వంగవీటి. రామారావు,కేఎల్ఎన్‌ప్రసాద్, అప్పిరెడ్డి,సామినేని.రమేష్,ఈదుల. కృష్ణయ్య, డేగ. కొండయ్య, వెంపటి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి



నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించే సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ కు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు తెలిపారు.. రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ రెండు విద్యార్థి వ్యతిరేక పాలను కొనసాగిస్తున్నాయన్నారు. పేద విద్యార్థులు చదువుకునే విధంగా వారి పరిపాలనలేదన్నారు. బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు విద్యను అంత కూడా ఊడిగం చేస్తూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నాయన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేయక చాలామంది పేద విద్యార్థులు చదువులు మానేశారన్నారు. కేవలం ఎన్నికల హామీలు తప్ప విద్యార్థులకు చేసిందేమీలేదన్నారు. ఏమీ లేదని విద్యాభివృద్ధికి నోచుకోలేదన్నారు. కొండమడుగు నరసింహ చిన్ననాటి నుంచి విద్యార్థి దశలో పేద విద్యార్థుల పక్షాన పోరాటం చేసిన వ్యక్తి ప్రస్తుతం బడుగు బలహీన వర్గాల, వ్యవసాయ కూలీల కోసం, కార్మికుల కోసం పోరాటం చేస్తున్న నాయకుడని భువనగిరిలో నరసింహని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేస్తున్న 19 నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ వారికి మద్దతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పట్టణ కార్యదర్శి చింతల శివ, పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్, ఎం బాడీ సాయి, మాటూరు సుశాంత్, గంటపాక నరేష్ పాల్గొన్నారు

'నిరుద్యోగులకు మొండిచేయి చూపిన సీఎం కేసీఆర్'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని మండి చేయి చూపించారని ఆలేరు ఎంపీపీ గంధ మల్ల. అశోక్ అన్నారు. టీడీపీ, సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్లఐలయ్య గెలుపు కోరుతూ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం పట్టణంలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల చెందిన కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హమీల అమలుపరచడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, కెసిఆర్ ప్రభుత్వంలో మండల ఎంఈఓ లు లేక ప్రభుత్వ పాఠశాలలో మానిటరింగ్ లేక ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పడిపోయాయని, నిరుద్యోగ భృతి ఇస్తామన్న హమీని తుంగలో తొక్కారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె. సోమీరెడ్డి, పిక్క. శ్రీనివాసు, జగతయ్య యాదవ్, ఆంజనేయులు. శివకుమార్ కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలేరు 12 వ వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ 12 వ వార్డు లో, ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కోరుటూరి ఇస్తారీ, కోరుటూరి, పెద్ద నర్సింహులు, కోరుటూరి, చిన్న. నర్సింహులు, కోరుటూరి. కిష్టయ్య, కోరుటూరి. భాస్కర్, కోరుటూరి. లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కట్టెగుమ్ముల. సాగర్ రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, మల్లెల. శ్రీకాంత్ పాల్గొన్నారు.

కూసుకుంట్ల అరుణ ఇంటింటి ప్రచారం

కూసుకుంట్లతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం
కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ



నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే మునుగోడు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలతోపాటు మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. మునుగోడును అన్ని రంగాల్లో ప్రభాకర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, కూసుకుంట్ల స్రవంతి, రమ్య, మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరచారి, పాశం సంజయ్‌బాబు, నాయకులు కొయ్యడ శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

డిసెంబర్ 12న దేశవ్యాప్త గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి

గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పైన తపాలా శాఖ అవలంబిస్తున్న అనుచితమైన అసంబద్ధమైన నిర్ణయాలతోటి వ్యతిరేకిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాటంలో భాగంగా , జేసిఏగా ఏర్పడి డిసెంబర్ 12న దేశవ్యాప్త గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకున్నది. దీనిలో భాగంగా గ్రామీణ తపాలా ఉద్యోగులందరినీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల సదుపాయాలను ఇవ్వాలని కమలేష్ చంద్ర కమిటీ నిర్ణయాలను అమలు చేయాలని చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి సోమవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ గారిని కలిసి గ్రామీణ తపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వ అలంపిస్తున్న విధానాల గురించి వివరించి వారి మద్దతు కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి దీనిపైన మేము కూడా నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వి.సత్తయ్య కార్యదర్శి వెంకటయ్య దస్ సింగ్ యాదగిరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాడింది సీపీఐ(ఎం)నే

కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-బీబీనగర్

కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సమ్మెలకు సంఘీభావం తెలుపుతూ పోరాడింది ఒక సీపీఐ(ఎం)మాత్రమేనని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి కొండమడుగు నరసింహ గెలుపు కోరుతూ సోమవారం మండలంలోని కొండమడుగులో స్టెర్లింగ్ స్టోనెక్స్, బ్రాహ్మణపల్లి లో హిందుస్థాన్ సానిటరీ వేర్, పరిశ్రమల వద్ద కార్మికులను కలిసి సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చేసిన పోరాటాలకు సమ్మెలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడు అండగా నిలబడిందని, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినప్పుడు పార్లమెంట్లో వాటిని వ్యతిరేకించి కార్మికుల తరపున పోరాడింది కేవలం సీపీఐ(ఎం)మాత్రమేనని గుర్తు చేశారు. అందుకోసం పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న కొండమడుగు నరసింహులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, స్టెర్లింగ్ స్టోనెక్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మునీశ్వర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎల్లంలా సత్యనారాయణ, మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు మందకిరణ్, యూనియన్ నాయకులు ఆంజనేయులు, బాలరాజు, అంజయ్య, అప్పలరాజు, సుబ్రహ్మణ్యం, బాల నరసింహ, పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే నర్సిరెడ్డిని గెలిపించాలి

•సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజల పక్షాన పోరాడే దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ కోరారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరించి, నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎమ్‌డీ.ఖయ్యుమ్, దొంకల యాదగిరి, ఎమ్‌డీ.ఖాసీమ్, వెల్తూరి జంగయ్య పాల్గొన్నారు.

అనిల్ కుమార్ రెడ్డికి రవాణా రంగ కార్మికుల మద్దతు

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆటో మరియు అన్ని రంగాల రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం, రవణ కార్మికులకు సంక్షేమ బోర్డు, ప్రతి ఏడాది 12000 ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో, డీసీఎం, ట్రాలీ యూనియన్ల అడ్డాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు 100% పెరిగాయని కానీ కార్మికుల ఆదాయం మాత్రం పెరగలేదని ఆయన అన్నారు. రవణ రంగా కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని అనేకమార్లు వినతి పత్రాలు ధర్నాలు నిరసనలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఫిట్నెస్ ఇన్సూరెన్స్ పెట్రోల్ డీజిల్ అధిక ధరలు పెంచి కార్మికుల శ్రమను దోచుకున్న బిజెపి, బి ఆర్ ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ నరసింహ చారి, తుమ్మల పాండు, మోహన్, నరేష్, వెంకటేష్, జంగారెడ్డి, సుమన్, బాలయ్య లు పాల్గొన్నారు.

చట్టసభలో ఎర్రజెండా అవసరం

మొదటిపేజీ తరువాయి...

అసెంబ్లీ సాక్షిగా పోరాటాలు చేసి సమస్యల పరిష్కార కోసం పూర్తి చేస్తారని చెప్పారు. మిర్యాలగూడలో త్రిముఖ పోటీ ఏర్పడిందని ఇందులో జూలకంటి రంగన్న పేదల మనిషిగా పేరుందని, మనందరం కంకణ బద్ధులై రంగన్న ను గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపుగా మారుతుందని చెప్పారు. మీకోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని పదవులు ఉన్నా లేకపోయినా పేద ప్రజల కోసం పనిచేస్తున్నానని తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే మిర్యాలగూడ ప్రజల గౌరవాన్ని పెంచుతానని చెప్పారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందని ఆనాడు మా పార్టీ అధికారంలోకి లేనప్పటికీ ప్రభుత్వాలు మెడలు వంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. తన గెలుపుతోనే నియోజవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని మిగిలిన వారు ఎవరు గెలిచినా అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని కనీసం సమస్యలపై మాట్లాడే అవకాశం కూడా రాదని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు ధనాన్ని నమ్ముకుని ప్రజలను కొనుగోలు చేయాలని చూస్తున్నారని తాను మాత్రం ప్రజలు నమ్ముకుని ఉన్నానని అందరూ ఆశీర్వదించి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. నియోజవర్గ ప్రజలు ఎంతో ఆలోచిస్తున్నారని తన గెలుపు దాదాపు ఖరారు అయిందని ఈ ఎన్నికల్లో ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పు ఇవ్వబోతున్నారని చెప్పారు.



ఫార్మాట్ సి -1

(వార్తాపత్రికలు, టివిలలో ప్రచురణ నిమిత్తం - అభ్యర్థుల కోసం ఉద్దేశించినది)

క్రిమినల్ కేసుల డిక్లరేషన్

(రిట్ పిటిషనల్ (సివిల్) నెం. 536 ఆఫ్ 2011 (Public Interest Foundation & others & Union Govt of India & Anr)లో సెప్టెంబర్ 25, 2018న ఆదరణీయ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి)

అభ్యర్థి పేరు, చిరునామా : **వేముల వీరేశం తండ్రి కొండయ్య, వయస్సు : 46, గ్రామం & మండలం : నకిరేకల్, నల్లగొండ జిల్లా-తెలంగాణ.**

రాజకీయ పార్టీ పేరు : **భారత జాతీయ కాంగ్రెస్**

(స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులు ఇక్కడ "స్వతంత్ర అభ్యర్థి" అని రాయాలి)

ఎన్నిక పేరు : **తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు-2023**

వినియోజకవర్గం పేరు : **నకిరేకల్ నియోజకవర్గం (యస్.సి) -95**

పైన తెలిపిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా నేను **వేముల వీరేశం** (అభ్యర్థి పేరు), నా నేర చరిత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందజేసే నిమిత్తం ఈ కింది వివరాలు ప్రకటిస్తున్నాను.

విచారణలో ఉన్న క్రిమినల్ కేసులు				క్రిమినల్ నేరాల్లో శిక్షపడిన నేరాల వివరాలు	
క్ర. సం.	కోర్టు పేరు	కేసు నెంబర్ ప్రస్తుత స్థితి	సంబంధిత చట్టాలు, సెక్షన్లు, నేరం వివరాలు క్లుప్తంగా	కోర్టు పేరు తీర్పు ప్రకటించిన తేది	నేరాల వివరాలు విధించిన శిక్ష
1.	J.F.C.M, కోర్టు నల్లగొండ నల్లగొండ జిల్లా	Cr.No. 194/2023	U/S 188,341,290 R/W 34 of I.P.C ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ NH-65 వాహనాల ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు.	లేవు	లేవు
2.	J.F.C.M, కోర్టు నకిరేకల్ నల్లగొండ జిల్లా	Cr.No. 128/2023	U/S 290, 336, 143,341,188 R/W 149 of I.P.C తేది : 01.06.2023న ముద్దాయి అనుమతి లేకుండా తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ట్రాపిక్ అంతరాయం కలిగించి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఆరోపణలు.	లేవు	లేవు
3.	J.F.C.M, కోర్టు నకిరేకల్ నల్లగొండ జిల్లా	Cr.No. 63/2023	U/S 143, 153, 504, 506, R/W 34 of I.P.C తేది:07.03.2023న ముద్దాయి తన సహచరులతో కలిసి హోలీ పండుగ సందర్భంగా నకిరేకల్ ఇందిరాగాంధీ బొమ్మ వద్ద ఒక వ్యక్తిని చూసి అసబ్యకరంగా తిట్టి, చంపుతానని బెదిరించిన ఆరోపణలు.	లేవు	లేవు
4.	J.F.C.M, కోర్టు రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా	Cr.No. 215/2021	U/S 341, 188, 269, 34 of I.P.C తేది:14.10.2021న ముద్దాయి నెం.3 కోవిడ్ సమయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా గుంపులుగా తిరుగుతూ బైక్ ర్యాలీ నిర్వహించిన ఆరోపణలు.	లేవు	లేవు
5.	J.F.C.M, కోర్టు నకిరేకల్ నల్లగొండ జిల్లా	Cr.No. 128/2021	U/S 420, 506, 509, R/W 34 of I.P.C తేది:05.05.2021 న ముద్దాయి అసబ్యకరంగా తిట్టి, అవమానపరిచి, వారికి నష్టం కలిగించిన ఆరోపణలు.	లేవు	లేవు
6.	J.F.C.M, కోర్టు నకిరేకల్ నల్లగొండ జిల్లా	Cr.No. 34/2020 C.C.No. 500/2020 విచారణలో ఉన్నది	U/S 143, 353, 188, 341,504, R/W 149 of I.P.C తేది :09.03.2020న ముద్దాయి నెం.1 తన సహచరులతో కలిసి హోలీ పండుగ సందర్భంగా అనుమతి లేకుండా డిజె తో పాటలు పెట్టి వచ్చి పోయే వారికి ఇబ్బంది కలిగించిన ఆరోపణలు.	లేవు	లేవు
7.	J.F.C.M, కోర్టు గురజాల, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్	Cr.No. 115/2009 విచారణలో ఉన్నది	U/S E.S Act తేది :03.07.2009న దాచేపల్లి పోలీసు వారి అనుమానాస్పదంగా ముగ్గురి ముద్దాయిలని ఆపి సోదా చేయగా వారి దగ్గర 2 సబ్బు పెట్టెలు మరియు స్టీల్ టిఫిన్ బాక్సులలో బాంబులు కలిగి ఉన్నారని వాటిని సీజ్ చేసిన ఆరోపణలు.	లేవు	లేవు
8.	J.F.C.M, కోర్టు గురజాల, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్	Cr.No. 13/2005 విచారణలో ఉన్నది	U/S 147, 148, 302, 307,R/W 149 of I.P.C & Section 25 and 27 of Arms Act. and Section 8 (1) of APPS Act. తేది:08.02.2005న ముద్దాయిలు 1 నుండి 20 వరకు చట్ట వ్యతిరేకంగా సమూహంగా ఏర్పడి తుపాకులు కలిగియుండి, తక్కలపహాడ్ గ్రామ పంచాయతి కార్యాలయం దగ్గర మృతుడు, D.V.N. నరసింహారావు ను ముద్దాయిలు నెం.1 నుండి 5 వరకు తుపాకులతో కాల్చగా అతను అక్కడికక్కడే చనిపోగా ఒక బుల్లెట్ ఇ.శివ నాగమణి అనే ఆమె కుడి పొట్ట భాగంలోకి వెళ్ళింది.	లేవు	లేవు

తేది :19-11-2023
స్థలం : నకిరేకల్

సం/-
వేముల వీరేశం

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు బిఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల వెంకటేష్,పల్లపాటి కృష్ణయ్య, నాగరాజు దశరణము, రాజు, జాంగిరి,ఎండ్ హెూలీ వారితోపాటు 200 మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లిఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి,చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,సర్పంచులు కొలను శ్రీనివాస్ రెడ్డి,కళ్లెం శ్రీనివాసరెడ్డి,రిక్కల ఇందిరసత్తిరెడ్డి,గుర్రం కొండయ్య,ఎలువర్తి యాదగిరి,చక్రం జంగయ్య మండల నాయకులు రిక్కల భాస్కర్ రెడ్డి, ఆల్మసిపేట కిష్టయ్య,మాచర్ల కృష్ణ,కొండ యాదగిరి, మెట్టు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల రూపురేఖలు మార్పు

- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



గ్రామాల రూపురేఖలను మార్చింది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుంటిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జంగాలవారిగూడెం గుంటుపల్లి గ్రామంలో పాల్గొని మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి రోడ్లు సరిగా లేని గ్రామాలకు లింక్ రోడ్లు విద్యుత్ సౌకర్యం సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ వైద్యరంగం అన్ని రంగాలను నియోజకవర్గంలో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిన దాఖలాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్స్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ఎంపీటీసి సురుగురు సుగుణ రాష్ట యువజన కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి వివేక్ రెడ్డి మెరెడ్డి కేశవ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం వేంకట రమణ రుపాని కృష్ణయ్య పోలే సైదులు రాపర్తి సురేష్ మర్రి మళ్లయ్య యకుబ్ మట్టయ్య జనిబాబా చందు కరుణాకర్ రెడ్డి రామలింగయ్య పద్మనాభం యాదగిరి పాల్వాయి సైదులు లక్ష్మయ్య రూపాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మండలంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ మండలంలోని పులిచర్ల గ్రామంలో గత మూడు రోజుల క్రితం సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు ఏర్పాటు చేశారు. కానీ తొలగించడం లేదు. దీంతో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారుల నిర్లక్ష్యంపై చర్చించుకుంటున్నారు. ఎన్నికలకు మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికైనా సంభధిత అధికారులు వాటిని తొలగించాలని కోరుతున్నారు.

'బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం'

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత విమర్శించారు సోమవారం స్థానిక పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అప్పులతో పాలన సాగిస్తుందని విరుచుకుపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంపై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అసత్య ఆరోపణలు చేయడాన్ని తప్పుపట్టారు. ఈ సమావేశంలో నాయకులు తండు నగేష్, జహంగీర్, శివ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల రథసారథి మట్టిపల్లి సైదులును గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయ కార్మిక ఉద్యమ నేత, ప్రజా ఉద్యమకారుడు, సీపీఐ(ఎం)కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లిసైదులును గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కోరారు.సోమవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మతోన్మాద బీజేపీని ఓడించాలని,ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే మట్టిపల్లిసైదులు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరన్న వారికి ఎర్రజెండా సత్తా ఏంటో చూపించాలని కోరారు.మునుగోడు ఉపఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం బీఆర్ఎస్‌తో జతకట్టామన్నారు. కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.



గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చింది కూడా వారే వల్లే సాధ్యమైందన్నారు.దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను బేషరతుగా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు.నియోజకవర్గంలో సాగు,తాగునీటి, ఇళ్ల స్థలాల కోసం కోసం పోరాడామన్నారు.సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల, కర్షకుల, బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గళమెత్తుతారన్నారు.అవకాశవాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లాకమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, జె.నర్సింహారావు, మిట్టగడుపుల ముత్యాలు, కందాల శంకర్‌రెడ్డి, మునగాల,మోతె, అనంతగిరి మండలాలకార్యదర్శులు చందా చంద్రయ్య, ములుకూరి గోపాల్‌రెడ్డి,రాపోలు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎరుపెక్కిన ఎర్రజెండా...

- దద్దరిల్లిన బైక్ ర్యాలీ
- కదం తొక్కిన కమ్యూనిస్టులు
- మీ వెంటే మేము అంటూ వేలాదిగా
- మిర్యాలగూడలో భారీ ర్యాలీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ షో అశేష జనాల మధ్య విజయవంతమైనది. వేలాది బైకులతో కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి ఎర్రజెండాలు చేతబోని భారీ ర్యాలీ నిర్వహించారు. వేములపల్లి నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ



అద్దంకి నార్కెట్పల్లి రహదారి నుంచి వయ వై జంక్షన్ మీదుగా రామచంద్ర గూడెం, తడకమళ్ళ ఎక్స్ రోడ్, రాజీవ్ చౌక్, హౌసింగ్ బోర్డ్, ఈదులగూడెం మీదుగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడనుండి వేలాది మందితో రోడ్ షో నిర్వహించారు. సుమారు కిలోమీటర్ల మేరకు ర్యాలీ ఉన్నది. అశేష జనవాహిని మధ్య రోడ్ షో నిర్వహించగా మధ్య మధ్యలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలు ఎదురొచ్చి పూల మాలలతో సన్మానించారు. ర్యాలీ జరిగినంత సేపు పూల వర్షం కురిపించారు. ఎర్రజెండాలు, ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలతో మిర్యాలగూడ ఎరుపుఎక్కింది. హనుమాన్ పేట నుండి రాజీవ్ సెంటర్‌వరకు సీపీఐ(ఎం) శ్రేణులు, జనాలతో రోడ్లు కిక్కిరిసి పోయాయి. రోడ్ షో చూసేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రోడ్ షో జరిగేటప్పుడు రోడ్డు కిరువైపులు ఉన్న ఓటర్లను సీపీఐ(ఎం) అగ్ర నేత సీతారాం ఏచూరి, ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తీగల సాగర్, శ్రీరామ్ నాయక్, రమ, ఎంవి.రమణ, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, ఆయూబ్, ఎండి.అంజాద్, రొండి శ్రీనివాస్, ఐలూ రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టాలి

- సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టాలని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపిలను ఓడించాలని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో బీఆర్ఎస్‌కి చెందిన నాయకులు చికూరి భిక్షం, పగిళ్ల రాజశేఖర్ సీపీఐ(ఎం)లో చేరగా వారికి దోనూరు నర్సిరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల సాధన కోసం కార్మికుల కష్టజీవుల మహిళల మైనార్టీల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టుల గొంతు అసెంబ్లీలో వినపడాలన్నారు. అవకాశవాద రాజకీయాలను తిప్పికొడుతూ ముందుకెళ్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సింగపంగా గౌరయ్య, సీనియర్ నాయకులు పగిళ్ల కృష్ణయ్య, సీనియర్ నాయకులు బొందు అంజయ్య, బొందు చిన్న నరసింహ, పంతులు నరసింహ, కట్ట మారయ్య ,నాయకులు సింగపంగా లింగయ్య, సింగపంగా సుగుణయ్య, బంధు చిన్న యాదయ్య, పగిళ్ల మధు, బొందు సుందరయ్య, నారగోని సైదులు, పగిళ్ల యాదయ్య, జిల్లపల్లి ముత్యాలు, కట్ట లింగస్వామి, చికూరి శ్రీనివాస్, చికూరి ప్రేమ్ సాగర్, జిల్లపల్లి శివ ఉన్నారు.

నియోజకవర్గంలో సంక్షేమ పథకాలందని గడపలేదు

- బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అందని గడప లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా సీఎం కావాలని ప్రజల ఆశీర్వాదం కోరంతున్నాన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు.ఇతర పార్టీల అభ్యర్థులు అవగాహనారాహిత్యంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనబడ్తా లేదా అని ప్రశ్నించారు.మేము చేసిన పనులు కాంగ్రెస్ వచ్చిన తర్వాత చేస్తామని చెప్పడం వారికే చెల్లిందన్నారు.అభివృద్ధి చేసిన కారుగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి..ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడిసైదిరెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి..తనకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పాలకవీడు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆ పార్టీ మండల నాయకత్వంతో కలిసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.కేసీఆర్ ప్రభుత్వం, తాము ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మండలానికి చేసిన అభివృద్ధిని అంకెల్లో వివరించారు.రూ.3.50కోట్లతో కస్తూర్బాపాఠశాల నిర్మాణం, రూ.170 కోట్లతో జానపాడు లిఫ్ట్ ఏర్పాటు,రూ. 270 కోట్లతో ఎస్ఎస్పీ కాలువలకు లైనింగ్ నిర్మాణం, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో 40 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్‌లో నీళ్లు ఉంటే, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడమని గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రైతులకు కరెంటు ఇవ్వరని విమర్శించారు. రైతాంగానికి కష్టాలు మొదలవుతాయని ఎద్దేవా చేశారు. తమ ప్రత్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంత సమస్యలను పట్టించుకున్నపాపాన పోలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సత్య నారాయణరెడ్డి, తీగలవెంకటరెడ్డి, మునగాల సైదిరెడ్డి, అప్పిరెడ్డి, అచ్చయ్యగౌడ్, సతీష్, రామారావునాయక్, నంబూరి కృష్ణారెడ్డి, జిల్లా విజయ్,మరియదాసు, కోటిరెడ్డి పాల్గొన్నారు.



అదేవిధంగా మండలంలోని బొత్తలపాలెంలో శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించారు.కేరళ తరహాలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పరుస్తూ, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోగాల వీరారెడ్డి, ఉపసర్పంచ్ అందే వెంకటయ్య, ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమినేని వెంకయ్య, ప్రచార కమిటీ సభ్యుడు అందే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలతో కేసీఆర్‌కు వణుకు

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను చూడగానే ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వణుకు పుట్టిందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని విమర్శలు చేశారు. కేసీఆర్‌కు మళ్లీ పట్టం కడితే తెలంగాణ రాష్ట్రన్నే తాకట్టు పెడతారన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ ఇందిరమ్మ రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి, పిసిసి ప్రతినిధి కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమావత్ చందు, కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు బిక్షం, శ్రీనివాస్, ప్రేమ్ చంద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అభివృద్ధిని మరిచిన పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పండి

- ప్రజాసమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పరిపాలించిన బీఆర్ఎస్‌ను ఓడించాలని, ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) కు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. సోమవారం మండలంలోని హనుమాపురం, చీమలకొండూరు, బస్వాపురం, అనాజిపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తూ సీపీఐ(ఎం) నిత్యం ప్రజలలో ఉంటుందన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న బస్వాపురం రిజర్వాయర్, వనపర్తి కత్వ భూ నిర్వాసితులకు మొదటి నుండి సిపిఎం పార్టీ అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించిందన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో వైద్య పరంగా విద్య పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు సీపీఐ(ఎం)కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, శాఖా కార్యదర్శులు మోటె ఎల్లయ్య, బొడ అంజనేయులు, నాయకులు దయ్యాల మల్లేష్, మానిక్యం , నాగరాజు,మధు, గణేష్ లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధుకు రాం.. రాం

- మిగిలిన పథకాలకు గుడ్ బై
- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు కి రాం.. రాం.. మిగిలిన పథకాలకు గుడ్ బై చెబుతారని ఆలేరు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత అన్నారు. మండలంలోని మైసిరెడ్డిపల్లి, హాజీపూర్, మల్యాల,గ్రామాల్లో సోమవారం జరిగిన ప్రచార సభల్లో మాట్లాడుతూ...ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరొక్కసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రైతులు నష్టం కలగకుండా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ బీఆర్ఎస్ ఇస్తుంటే కాంగ్రెస్ 3 గంటలే ఇస్తామని రైతు వ్యతిరేక మాటలు మాట్లాడుతోందని ఇలాంటి వారికి ప్రజలను ఓటు అడిగే అక్కే లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాదు బీఆర్ఎస్ ఇప్పటికే రాష్ట్రంలో పది గ్యారంటీలు అమలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పథకాలను పేరు మార్చి కొత్తగా ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించనున్నట్లు గొంగడి సునీత తెలిపారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే లబ్ధిదారుల పింఛన్ మొత్తాన్ని పెంచడం ఖాయమన్నారు. దళిత బంధు తదితర పథకాలు నిరంతరం కొనసాగుతాయని, అందరికీ లబ్ది చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి,ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ బాల్ నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిడి రాంరెడ్డి, నాయకులూ బొంనకుర మల్లేశ్, కట్ట శ్రీకాంత్, భరత్, ఉపేందర్, మహేశ్ గౌడ్, మైలారం నరసింహ, ఉట్ల నాగేష్, రమేష్, జల్ల బాల్ నరసయ్య, రాములు, తదితర పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకు దైవ సాక్షిగా హామీ ఇస్తున్నాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కు తాను దైవసాక్షిగా హామీ ఇస్తున్నానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య తెలిపారు.సోమవారం యాదగిరి గుట్ట పట్టణ పరిధిలోని గుండ్ల పల్లి, పాత గుట్ట ,యాదగిరి పల్లి ,గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో అవినీతికి తావు లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు.గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆస్తులు సంపాదించింది తప్ప అభివృద్ధి కి కృషి చేయలేదన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కుటుంబ పాలనే ధ్యేయంగా పనిచేస్తుందని ఉద్యమకారులను



పక్కకు పెట్టిందని ద్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలో పక్కాగా అమలయ్యేందుకు తానే స్వయంగా కృషి చేస్తానన్నారు.ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్ ,ముఖ్యర్ల మల్లేష్ నాయకులు భరత్ హరీష్ బందరాపు బిక్షపతి మధుకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

12స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఉమ్మడి జిల్లాల్లో 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.రైతుబంధు ఆపిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఖతం చేయాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని ఏపూర్ ,ఆత్మకూరు, ఏనుబాముల గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు.రైతుబంధు ఆపిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఖతం చేయాలని ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపును ఆపలేరన్నారు.అనంతరం పాతర్లపాడు గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మరి



కొంతమంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణ, ఎంపీపీమర్ల స్వర్ణలత, తూడి నర్సింహారావు, కొనతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, సానబోయిన రజిత సుధాకర్, మంజుల శ్రీనివాస్,మీరాసుందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను మట్టి కరిపించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను మట్టి కరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీళ, సీపీఐ(ఎం) నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు కోరారు. సోమవారం మండలంలోని గొల్లగూడెంలో సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులతో దివాలా తీసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని కేసీఆర్ ప్రగల్భాలు పలికిన ప్రస్తుతం ఆరు లక్షల కోట్లకు అప్పు చేరిందన్నారు. మరోసారి బిఆర్ఎస్ కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని తాకట్టు పెడతాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు డబ్బు సంచులతో ఓట్లు కొనేందుకు వస్తున్నాయన్నారు. ప్రజలు మోసపోకుండా కమ్యూనిస్టులను ఆదరించి అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పాలడుగు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మరొకసారి అవకాశమివ్వండి..మునుగోడును అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మరొకసారి అవకాశమివ్వండి మునుగోడును అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం అల్లాపురం పీపల్ పహాడ్,నాగారం, కొయ్యల గూడెం,ఎల్లగిరి,ఎల్లంబాయి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మరొకసారి కేసీఆర్ గెలవ బోతున్నాడు అని మునుగోడులో మరొకసారి నాకు అవకాశం ఇస్తే 571 కోట్లతో పెండింగ్



పనులన్నీ పూర్తి చేసుకుందామని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే మునుగోడు నియోజకవర్గం మళ్ళీ 5 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి పోతుందని కూసుకుంట్ల అన్నారు.మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి ప్రభుత్వం కేసీఆర్ ను నమ్మి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఆరు గ్యారెంటీలూ అమలు చేస్తా

- చెరువుగట్టులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ప్రమాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు



గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేస్తామని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం చెరువు గట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఏఐసిసి కమిటీ సభ్యులు పర్వీజ్ ఖాన్, వీరేశంతో ప్రమాణం చేయించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ నవంబర్ 30 న జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఆదరించి చేయి గుర్తుపై ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లు. అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉశయ్య, అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, రేగట్టే రాజశేఖర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి,, రేగట్టే నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, జేరిపోతుల భరత్ సట్టు సత్తయ్య, తదితరుల్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం లో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ ఇంటింటి ప్రచార నిర్వహించారు. సోమవారం దేవరకొండ పట్టణంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం ప్రచారం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు, మండలంలోని బద్యానాయక్ తండ కు చెందిన 20 కుటుంబాలు, నేరేడు గుమ్ము మండలం గుర్రపుతండాకు చెందిన 10 కుటుంబాలు రవీంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్ జయప్రకాష్, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, గాజుల ఆంజనేయులు, నీలా రవికుమార్, గాజుల రాజేష్, పున్న శ్రీను శ్రీరాములు, జానీ బాబా, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, అశోక్, అబ్దుల్లా పాల్గొన్నారు.



ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండరూరల్



బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ప్రలోభాల పట్ల ఎన్నికల కమిషన్ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలు పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా జాగ్రత్త వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం పులిగిల్ల గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికలలో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేస్తున్నారని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని ఎన్నికల కమిషన్ అధికారులు వీరి ప్రలోభాల పట్ల అప్రమత్తంగా ఉండి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఇలాంటి ప్రలోభాలకు గురిచేసే రాజకీయ పార్టీలను తిరస్కరించాలని కోరారు. ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు మద్యాన్ని ఎరగా చూపి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ప్రజలను కనీసం పట్టించుకున్న పాపాన వారు పోరని ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకొని ప్రలోభాలకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలను ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, సహాయ కార్యదర్శి మారబోయిన నరసింహ, మాజీ ఎంపీటీసీ బుగ్గ ఐలయ్య, నాయకులు దొడ్డి బిక్షపతి, వరికుప్పల యాదయ్య, శంకరయ్య, వేముల అమరేందర్, బొడ్డు రాములు, మారబోయిన ముత్యాలు, వరికుప్పల నరసింహ, వేముల జ్యోతి బాబు, బుగ్గ ఉదయ్ పాల్గొన్నారు.

ఆటో ఫల్టి కొట్టి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని బాదలాపురం రైస్ మిల్లుల వద్ద సోమవారం ఆటో ఫల్టికొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన బండ్ల కృష్ణమూర్తి (50) చిరు వ్యా పారం చేసుకుంటూ నేరేడుచర్లలో జీవనం సాగిస్తున్నారు. తన సొంత పనుల మీద నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో డివైడర్‌ను ఢీకొని అటో ఫల్లికొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణీసున్న కృష్ణమూర్తికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు పేర్కొన్నారు. అటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు గాయాలపాలైనట్లు తెలిపారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని పోస్తుమార్గం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో సోమవారం కేంద్ర భద్రతా దళాలు, చిట్యాల పోలీసులు కలిసి ముఖ్యమైన ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ మహేష్, చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి కవాతులో పాల్గొని మాట్లాడారు. శాసనసభ ఎన్నికలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర భద్రతా దళాల తో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు నిర్వహించారు.ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని హక్కు అన్నారు

నేటితో ప్రచారానికి తెర..!

మొదటిపేజీ తరువాయి...

సీఎం కేసీఆర్ 12 నియోజకవర్గాలలో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్ని నియోజకవర్గాలలో రోడ్ షోలు నిర్వహించార.ు కాంగ్రెస్ తరపున ఆ పార్టీ చీఫ్ రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని భువనగిరి, నకిరేకల్, ఆలేరు మరికొన్ని నియోజకవర్గం ప్రచారం చేశారు. అదేవిధంగా ఆ పార్టీ జాతీయ నేత మల్లికార్జున ఖర్గే నల్గొండలో పాల్గొన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ కోదాడ నియోజకవర్గాలలో ప్రచారం చేశారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భువనగిరి మిర్యాలగూడ ప్రాంతాలలో రోడ్ షోలు నిర్వహించి కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఆ పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, అగ్రనేతల ప్రచారాలు పూర్తి చేశారు. బీజేపీ తరపున ఆ పార్టీ హోం మంత్రి అమీషా సూర్యాపేట నల్గొండ నియోజకవర్గాలలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు జిల్లాలోని 11 నియోజకవర్గాలలో ఆ పార్టీ కేంద్ర మంత్రులు జాతీయ నాయకులు ప్రచారం చేశారు. ఇప్పటికే అగ్ర నేతల ప్రచారం పూర్తికాగా నేడు మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడనుంది.

మూగబోనున్న మైకులు, సభలు

ప్రచారం నేటి సాయంత్రంతో తెరపడనుంది. దీంతో ఆయా పార్టీల మైకులు, సభలు, సమావేశాలు బంద్ కానున్నాయి. నేటి సాయంత్రం 5:00 వరకే సమయం ఉండడంతో ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులు చివరి అవకాశంగా మరోమారు ఓటర్లను కలిసేందుకు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా వాహనాలు పెట్టి మైకుల ద్వారా విస్తృత ప్రచారం చేశారు. అటు ప్రచారాలు సాయంత్ర 5 ఐదు గంటలతో బంధు కానున్నాయి. అదేవిధంగా అభ్యర్థులు ప్రచారాలను నిలిపివేయనున్నారు. గత 16 రోజులుగా మార్మోగిపోయిన ప్రచారాలు మూగబోయినన్నాయి. ఐదు గంటల తర్వాత అభ్యర్థులు ఎలాంటి ప్రచారాలు చేయకుండా ఎన్నికల సంఘం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం ఐదు తర్వాత గ్రామాల్లో వాడల్లో ప్రచారం జరగకుండా పోలీస్ బందోబస్తుతో నిఘ ఉంచనున్నారు.

తెరపైకి ప్రలోభాల పర్వం

నేటితో ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రలోభాలు చేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఓటర్లకు డబ్బు మద్యం పంపిణీ చేసినందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఓటుకు 500 నుంచి 5 వేల వరకు ఇచ్చిందెందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీలు పడుతున్నట్లు తెలుస్తుంది. ఇలాగైనా ఓటుకు నోటు ఇచ్చి ఓట్లను కొనాలని ప్రధాన పార్టీలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే కొన్ని గ్రామాలలో నోట్ల కట్టలను డంపు చేసి ఓట్లకు ఒక ఇన్చార్జిగా నియమించి వారి ద్వారా స్థానిక నేతలు సూచన మేరకు ఓట్లకు నోటు పంచే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఇతర పార్టీల కంటే ముందే తాము నోట్లోకి డబ్బులు ఇవ్వాలని నిర్ణయంతో కార్యచరణ అమలు చేస్తున్నారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు డబ్బులు పంపిణీ చేనున్నట్టు తెలుస్తుంది. ప్రతిపక్ష పార్టీలు ఓటుకు వేయి రూపాయలు ఇస్తే దానికి అదనంగా 500 లేదా వెయ్యి పెంచి ఇచ్చే ఆలోచన లో ఉనట్లు సమాచారం. కొన్ని గ్రామాల్లో వాడల్లో ఆ ప్రాంత పెద్దలకు దావతులు ఇచ్చి తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఇంటింటికి చికెను, మరి కొన్ని చోట్ల చీరలు ఇతర గృహ వస్తువులు పంపిణీ చేనున్నట్లు సమాచారం. ఎలాగైనా ప్రలోభాలు పెట్టి ఓట్లు వేయించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

30న పోలింగ్ 3న కౌంటింగ్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడింది. ఈ నెల 30 న తెలంగాణ వ్యాప్తంగా ఒకేసారి పోలింగ్ జరగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో గురువారం పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఓటర్స్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేశారు. 80 సంవత్సరాలు పై దాటిన ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల ద్వారా తరలించి ఓటు వేయించనున్నారు. దీనికి అవసరమైన రవాణా ఖర్చులు కూడా ఎన్నికల సంఘం భరించనుంది. ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న ఓట్లను వారి ఇంటి వద్దకు వెళ్లి ఓట్లను వేయించారు. ఎన్నికల విధిలో ఉన్న అధికారులు ఓట్లను ఆయా డివిజన్ కేంద్రాలలో ఓట్లు వేయించి ప్రక్రియ పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలలో వెలుతురు గాలి ఉండే విధంగా ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ పెట్టారు. పోలింగ్ సజావుగా జరిగేలా ప్రత్యేక అధికారులను నియమించారు. పోలింగ్ పూర్తయ్యాక ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రతతో స్ట్రాంగ్ రూములకు తరలించనున్నారు. డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించనున్నారు.



చెప్పుల షాప్‌లో మద్యం పట్టివేత

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణంలోని ఒక చెప్పుల షాపులో అక్రమంగా నిలువ ఉంచిన మద్యం బాటిల్ లను నార్కట్ పల్లి కట్టంగూర్ఎలక్షన్ ఫ్లయింగ్ టీమ్ కు అందిన సమాచారంతో సోమవారం రాత్రి తనిఖీ నిర్వహించి జప్తు చేసినట్లు టీమ్ ఇంచార్జ్

వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మొత్తం 30 బాటిల్లు ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మద్యం బాటిల్ లను భద్రపరిచారు.

బృందాకారత్ రోడ్‌షోను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్‌లో మంగళవారం జరిగే సీపీఐ(ఎం)పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్‌రోడ్‌షోను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్నరోడ్‌షోకు పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిబ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, మండల కార్యదర్శి పి.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : JULAKANTI RANGA REDDY, **CPI(M) OFFICE, SEETHARAMPURAM, MIRYALAGUDEM, NALGONDA DISTRICT - 508207**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **MIRYALAGUDEM - 88**

I, JULAKANTI RANGAREDDY a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District	76/2017 (CC No.37/2019)	Pending	143, 188, 341, r/w149 IPC – PS:(Vijayapiri (T)

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
JULAKANTI RANGA REDDY

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : KONDAMADUGU NARSIMHA, **3-39, MUTHIREDDY GUDEM, BHONGIR MANDAL, RAYAGIRI RURAL, YADADRI BHUVANAGIRI DIST- 508116**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) (Independent candidates should write "Independent" here)

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **BHONGIR - 94**

I, KONDAMADUGU NARSIMHA a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Addl. Jr. first class Magistrate, Bhuvanagiri	118/2020 (CC No. 540/2020)	Conviction 500 fined at 08.09.2023	188, 269 IPC PS: Bhongiri Town

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
KONDAMADUGU NARSIMHA

నిజాయితీకి, నిబద్ధతకు ప్రతిరూపం

- **మునుగోడు నియోజకవర్గం సీపీఐ(ఎం)అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి**

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సమాజ మార్పు కోసం నేను సైతం.. అంటూ తాడిత పీడిత ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో,ఆశయంతో రాజకీయ రంగంలో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రవేశించి అతి సామాన్యమైన మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన మునుగోడు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి నవతెలంగాణతో ముఖాముఖి...



మునుగోడు నుండి ఎందుకు పోటీ చేస్తున్నారు?

ఎర్రజెండా ఉద్యమాలకు నిలయంగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలో డివైఎఫ్ నాయకునిగా,చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శిగా నల్లగొండ డివిజన్ కార్యదర్శిగా పనిచేసినాను. 2000-09 వరకు సీఐటీయూ డివిజన్ కార్యదర్శిగా పనిచేశాను. 2009 నుండి సీఐటీయూ చండూరు అధ్యక్షునిగా 2013 వరకు పనిచేశాను. 2008 నుండి 2011 వరకు మునుగోడు పార్టీ డివిజన్ కార్యదర్శిగా పనిచేశాను, జిల్లా విభజన తర్వాత భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా పనిచేస్తున్నాను.నల్లగొండ జిల్లా సమగ్ర అభివద్ధి కోసం జరిగిన పాదయాత్రలో మునుగోడు నియోజకవర్గం మొత్తం నడిచాను.

కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సైకిల్ యాత్రలో పాల్గొని వింజమూరు,మేలవాయి,నాంపల్లి లాంటి అనేక గ్రామాలలో దళితులకు దేవాలయంలో ప్రవేశం కల్పించిన. మేలవాయిలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో,పన్నూర్ లో ప్రభుత్వం వ్యవసాయ భూమిని స్వయంగా నాగలితో దున్నిన. పార్టీ నాయకుల సహకారముతో దళితులకు ఇప్పించిన.మర్రిగూడెం మండలం యర్రగడ్డపల్లి ఒక భూస్వామి ఆక్రమణలో ఉన్న భూమి దళితులకు ఇప్పించిన.అదే గ్రామంలో ఇండ్ల స్థలాల భూమిని పేదలకు పంచటంలో ముఖ్యమైన పాత్ర వహించాను.గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్‌గా, సర్వేల్ గ్రామ పంచాయతీ సభ్యునిగా ఏక కాలంలో 1985 వరకు పనిచేశాను.

ఉద్యమంలో ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి?

1996 పీపుల్స్ వార్ దళం మా ఇంటిపై దాడి చేసి మా తమ్ముడు దోనూరు సత్తిరెడ్డిని హత్య చేశారు. దీనితో కొంతకాలం ఇబ్బందులకు గురైనా, అప్పటి పార్టీ జిల్లా నాయకత్వం సహకారంతో ప్రజాపోరాటంలో పాల్గొని నిరంతరం పనిచేస్తున్నాను. నల్లగొండలో నివాసం ఉంటూనే అంగరక్షకుల సాయంతో మునుగోడు నియోజకవర్గం పర్యటించేవాణ్ణి.ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నాను.

ఉద్యమ నేపథ్యం

2002 నుండి మునుగోడు నియోజకవర్గంలో అంగన్వాడీ,గ్రామపంచాయతీ,గ్రామ సేవకులు,భవన నిర్మాణ కార్మిక సంఘం, మిషన్ భగీరథ,ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికుల సమస్యలపై సీఐటీయూ పిలుపు అందుకని పోరాడారు. ఆర్టీసీ పరిరక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.కార్మికుల ప్రజల సమస్యల పరిష్కారం వత్తిగా స్వీకరించి పని చేశారు.

నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

చైతన్యవంతమైన మునుగోడు నియోజకవర్గ ప్రజలు ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి.రాజకీయాలను వ్యాపారంగా మార్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కూసుకుండ్ల ప్రభాకర్ రెడ్డి, చలమల్ల కష్ణారెడ్డి లను ఓడించాలి. రాజకీయాలను భ్రష్టు పట్టించిన వీళ్లను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి. ప్రజాస్వామిక,లౌకిక, సామాజిక శక్తులు బలపర్చిన సిపిఐ(ఎం) అభ్యర్థిగా పోటి చేస్తున్న దోనూరి నర్సిరెడ్డి, సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలి.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డులో సోమవారం చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా బ్యాలెట్లో కారు గుర్తును చూపిస్తూ చిరుమర్తి లింగయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిట్ట బొందయ్య, జంగయ్య ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని శివన్న గూడ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య,గడగోటి వెంకటేష్, పిట్టల రమేష్, అప్పనగోని యాదయ్య, నరసింహ, జనిగల సత్తయ్య పాల్గొన్నారు.

పని చేయని ఎస్‌బీఐ ఏటీఎం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



సమస్యల వలయంలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని జెన్కో సర్కిల్ కార్యాలయం వద్ద ఉన్న ఎస్బీఐ ఏటీఎం గత కొన్ని రోజులుగా పనిచేయకపోవడం, నిత్యం మూసివుంచడం వలన బ్యాంకు ఖాతాదారులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏటీఎం సాకేతిక లోపమో యాజమాన్య లోపామో తెలియడంలేదు. సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వినియోగదారులు కోరుతున్నారు.

అవకాశవాద మేనిఫెస్టోలను ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యేగా గెలిపిస్తే నకిరేకల్ సమగ్ర అభివద్ధికి కషి చేస్తా
- నకిరేకల్ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-నకిరేకల్

సాధారణ వ్యవసాయ కుటుంబంలో కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో జన్మించిన బొజ్జ చిన్న వెంకులు విద్యార్థి ఉద్యమాల పట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆ తర్వాత ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు



నిర్వహిస్తూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా వారికి అండగా ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారు. ఇనుపాముల గ్రామ సర్పంచ్ గా, పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా కొనసాగుతున్న వెంకులును నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గంలో విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో ఆయన మాట్లాడారు.

మీ రాజకీయ జీవితం ఎలా ప్రారంభమైంది

చిన్న వెంకులు 1987- 88 నుండి సీపీఐ(ఎం) పార్టీ సభ్యునిగా కొనసాగుతున్నారు. 1990 - 91లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడిగా, 1993 నుండి 2000 వరకు రైతు సంఘం లో పనిచేశారు. 2001 నుండి 2006 వరకు ఇనుపాముల గ్రామపంచాయతీ సర్పంచ్ గా, 2010 నుండి పది సంవత్సరాలు కేతపల్లి మండల పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. 2013 నుండి 2019 వరకు కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా కొనసాగారు. ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

చేసిన ఉద్యమాలు, ప్రజా పోరాటాలు వివరించండి

2005లో వ్యవసాయ కార్మిక సంఘం నేతగా నియోజకవర్గ వ్యాప్తంగా విస్తతంగా పర్యటించి ఉపాధి హామీ కూలీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని పోరాటాలు నిర్వహించారు. ముఠామేస్త్రీలకు రేట్ల పెంపు కోసం కషి చేశారు. అదేవిధంగా 2007లో భూ పోరాటం జరుగుతున్న సమయంలో ఐదు రోజులు ఆమరణ నిరాహార దీక్ష కేతపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. నకిరేకల్ మండలంలోని చందంపల్లి, గోరింకలపల్లి శాలిగౌరారం మండలంలో దేవదాయ భూముల దున్నారన్న కారణంతో కేసులు నమోదయ్యాయి. నాడు కోనేరు రంగారావు కమిటీ రాష్ట్రంలో 29 రకాల భూములు 60 లక్షల ఎకరాలు ఉన్నాయని తేల్చింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం ఉన్న 60 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేయాలని భూములు దున్నమన్నారు. కేతపల్లి మండల కార్యదర్శిగా ఉన్న సమయంలో మూసి ప్రాజెక్టు ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా ఇనుపాముల గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలోని మంచినీటి కొరతను తీర్చేందుకు సుమారు 43 బోర్లు వేసి ప్రజల దాహార్తిని తీర్చామన్నారు. పిఎసిఎస్ చైర్మన్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఒక సీజన్ లో ఒక లక్ష 16 వేల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసి మూడేళ్ల కాలంలో సహకార సంఘానికి కోటి 40 లక్షలు కమిషన్ రూపంలో ఆదాయం వచ్చే విధంగా కషి చేశానన్నారు.

చివరగా ఒకసారి

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అవకాశవాద మేనిఫెస్టోలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేస్తున్నాను. నర్రా వారసునిగా, ఆయన శిష్యులుగా, నకిరేకల్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రజలు తనను ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. పాలక, ప్రతిపక్షాలు డబ్బు, మద్యం ప్రవాహం చేసిన ఓట్లు మాత్రం సిపిఎంకు వేస్తారన్న విశ్వాసం ఉంది.

Format C-2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25% September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

* Name of Election : (GENERAL ELECTIONS) MEMBER OF LEGISLATIVE ASSEMBLY-2023

Name of State/ UT: **TELANGANA**

1	2	3	4		5	6	7
	Name of Name of the constituency	Name of candidate	(A)Pending criminal cases		(B)Details about cases of conviction for criminal offences		
SI No			Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court offence(s) & punishment imposed	Description of offence(s) punishment imposed	Maximum Punishment Imposed.
1	96-THUNGATHURTHY (SC)	MANDULA SAMEL	Judicial First Class Court at Thungathurthy	Section 188 IPC (Disobedience to order duly promulgated bby public servant)	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

'రైతు నోటికాడ బుక్క ఎత్తగొట్టిన కాంగ్రెస్'

నవతెలంగాణ-రాజపేట

రైతుబంధును నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఇచ్చిన ఫిర్యాదుతో రైతుల నోటి బుక్కను ఎత్తగొట్టి కాంగ్రెస్ పార్టీ గర్వాంగా చెప్పుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. సోమవారం రాజాపేట లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లబొల్లి కాంగ్రెస్ రైతులపై అసలు రంగు బయటపడిందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రద్దు చేస్తారని తెలిపారు. ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రైతుల ఖాతాలోకి రైతుబంధు డబ్బులను జమ చేస్తారని భరోసా ఇచ్చారు . రైతులకు 24 గంటల కరెంటు వద్దని మూడు గంటలు సరిపోతుందని ఇప్పటికే ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ రైతుబంధును ఆపి వేయించడం ఎంతవరకు న్యాయమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్రెడ్డిని 50వేల పైచిలుకుఓట్ల మెజారిటీతో గెలిపించుకొని హట్రిక్ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : DONURI NARSIREDDY, **DODDI KOMARAIAH BHAVAN, NEAR SYVGASG STATUEM NALGONDA TOWN AND DISTRICT - 508001**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **MUNUGODE - 93**

I, DONURI NARSIREDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

SI No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Medchal Court	566/2023	Pending	498-A IPC and Sec 3&4 DP act - PS: Pet Baseerabad, Cyberabad

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

SI No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
DONURI NARSIREDDY

పైళ్ల శేఖర్ రెడ్డి గెలిపించాలని చింతల ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భూదాన్ పోచంపల్లి మునిసిపాలిటీ కేంద్రం లో ముఖ్య నాయకుల ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని అని గ్రామాలలో ఇంటి ఇంటికి తిరిగి ఈవీఎంపై అవగాహన చేయాలని సీరియోల్ నంబర్ 4 కారు గుర్తు పైన ఓటు వేసేలా వృద్ధులకు అవగాహన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, చింటిపోలు విజయ లక్ష్మి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు పట్టి సుధాకర్,వైస్ ఎంపీపీ పక వెంకటేష్, మునిసిపల్ వైస్ చైర్మన్, బతక లింగస్వామి, సీసా వెంకటేష్, పి ఎ సి ఎస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ బాలచందర్, కౌన్సిలర్స్ , జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్,గొద్దసు అనిల్, కొండ శివ, కిరణ్, శ్రీశైలం, మధు, నాగారం నరేష్ లు పాల్గొన్నారు.

రఘునాథపురంలో ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కై సోమవారం ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు పాల్గొన్నారు..రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ నేత, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం బింగి శివరాజు నల్ల అశోక్ భోగరాజు కటకం చిన్న వెంకటేశం రా సూరి నర్సయ్య ఆలేరు నియోజకవర్గం స్వామి డొంకెన మహేందర్ బింగి నగేష్ ఆడెపు బాబు శంకర్ కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

.కబడ్డీ ఉమెన్స్ జట్టు ఎంపికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఫ్రెండ్స్ క్లబ్ఆలేరు 70 యాదాద్రి భువనగిరి కబ్బడి ఉమెన్స్ జట్టు సెలక్షన్స్ ఆలేరు పట్టణంలో సోమవారం ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సెలక్షన్స్ కు ముఖ్య అతిథిగా స్థానిక మండల అధికారి ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ పాల్గొని క్రీడా కారులని ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు, సమావేశానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల. నాగయ్య అధ్యక్షత వహించారు. సెలక్షన్ లో సెలెక్ట్ అయినా జిల్లా జట్టు డిసెంబర్ 3 నుండి 6 వరకు నిజామాబాద్ జిల్లాలోజరిగే రాష్ట్ర స్థాయి క్రీడలో పాల్గొంటారు. జిల్లా జట్టుకు క్రీడా దుస్తులు బుర్ర. మహేందర్ యాదవ్ ,అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రకటించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలలో గీతా , సహాయ కార్యదర్శి పూల. చంద్రకుమార్, విజయ్ కుమార్, సురేందర్, నరేష్, సందీప్, దినేష్, విద్యాచరన్, నాగ పూర్ణిమ, మనిషా, అనిల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- చెక్‌పోస్టుల్లో గట్టి నిఘా పెంచాం
- బృందాలు నిరంతరం తనిఖీలు
- పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92.5 శాతం
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అంతటా పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో 183 కేసుల్లో పట్టుబడిన నగదు, బంగారం, వెండి అలాగే ఇతరవస్తువుల విలువ 4,84,66,316 ఉండగా 173 కేసులకు సంబంధించి రూ. 4,65, 15,301 గలవి అప్పీల్లకు రాగా వాటిలో 170 కేసుల కు గాను రూ. 3,43, 65, 310 రూపాయలు విడుదల చేయనైనదని అలాగే 3 కేసులకు సంబంధించి రూ. 1,21, 95, 226 రూపాయలు ఐ. టి శాఖకు రిఫర్ చేశామన్నారు. మోడల్ కోడ్ ఉల్లంగన కింద 3 కేసులు నమోదు చేసామని, అలాగే దినపత్రికలలో వచ్చే ఫెయిడ్ ఐటమ్స్, ప్రకటనలపై సత్వర చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో ముందస్తుగా ఏర్పాటు చేసిన బృందాలు ఇంటింటికి వెళ్లి 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92.5 శాతం జరిగిందని అలాగే ఇప్పటివరకు ఓటర్ స్లిప్స్ పంపిణీ 98 శాతం జరిగిందని మిగిలిన 2 శాతంలో మరణాలు, మార్పులు, గైరాజరులు ఉన్నాయన్నారు.28.11.2023 సాయంత్రం 5.00 వరకు జిల్లాలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని ఆదిశగా అన్ని పార్టీలు ప్రచారం ముగించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే 29న కూడా ఆయా నియోజక వర్గాలలో ఆర్.ఓ లు, సాధారణ, వ్యయ పరిశిలకుల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం ఇచ్చామని తెలిపారు.అభ్యర్థులు ఎక్కువగా పోటీలో ఉండడంతో కోదాడ, సూర్యాపేటకు బ్యాలెట్ యూనిట్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 172 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బృందాల ద్వారా ఇప్పటివరకు 833 కేసులు నమోదు చేశామని, 319 మందిని అరెస్ట్ చేయడం తో పాటు అక్రమ మద్యం 66838 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నమని వాటి విలువ రూ. 4, 27, 10, 596 రూపాయలు ఉంటుందన్నారు. అలాగే 50 వాహనాలను సీజ్ చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, డీఈఈ ఈ మల్లేషం, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు.సోమవారం ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు పలు చర్యలు తీసుకుంటున్నారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంతోపాటు మండల పరిధిలోని వెంపటి రావులపల్లి, ఎక్స్‌రోడ్ తండా, మానాపురం ఏనేకుంటతండాలలో సీఆర్పీఎఫ్ కంపెనీ బలగాలు కవాతు నిర్వహించారు.ఈ కవాతులో ఏఎస్ఐ రామ్‌కోటి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ సమర్థంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కౌంటింగ్‌హాళ్లలో ఎన్నికల కౌంటింగ్ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు సూచించారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ గోడౌన్ నందు ఏర్పాటు చేసిన సాధారణఎన్నికల కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు , అలాగే మైక్రో అబ్జర్వర్ల శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు సి. హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ మాట్లాడారు.కౌంటింగ్ శిక్షణా కార్యక్రమాల్లోచక్కగా తర్ఫీద్ పొంది అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్‌ను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.సమస్యలు ఉత్పన్నమైతే అందుకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని అలాగే ఆరోజు నింపే ప్రతులను జాగ్రత్తగా చేసి పూరించాలన్నారు. తదుపరి సిబ్బందికి హ్యాండ్స్ ఆన్ శిక్షణ శిక్షకులచే శిక్షణ ఇచ్చామన్నారు.తదుపరి కౌంటింగ్‌కేంద్రాలను పరిశీలించి వసతుల ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల ఆర్వోలు కె. వీరబ్రహ్మచారి, సూర్యనారాయణ,జగదీశ్వర్‌రెడ్డి,తహసీల్దార్లు శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణయ్య,రంగారావు, మహేందర్ రెడ్డి,యాదగిరిరెడ్డి,శిక్షకులు వెంకటేశ్వర్లు, రమేష్, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ..కారు గుర్తుకు ఓటేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సంక్షేమ పథకాలు అమలు కావాలంటే.కారు గుర్తుకు ఓటేసి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం పోచంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశమై ఈ సందర్భంగా మాట్లాడుతూ పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ నెల 30 జరగబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డగెలుపు కోసం అందరం కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైసీపీ పాక వెంకటేశం. జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పార్టి సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, గుండు మధు, తడక రమేష్ చిట్యాల్ శ్రీనివాస్ సీత వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ నిండా దళారులే

- బీఆర్ఎస్,కాంగ్రెస్‌ల ఎజెండా ఒక్కటే
- ప్రజా గొంతుక మూగబోయింది
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నేరేడుచర్ల

అసెంబ్లీ నిండా దళారులు చేరారని, పేదల సమస్యలు అడిగే నాయకుడే లేడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో జరిగిన పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి గెలుపు కాంక్షిస్తూ జరిగిన ర్యాలీలో వారు మాట్లాడారు. ప్రజా గొంతుక మూగబోయిందని, పేదల సమస్యలు అడిగే నాయకుడే లేడన్నారు.అందుకే సీపీఐ(ఎం) అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.పదేండ్ల కాలంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని, అందరికీ డబుల్ బెడ్ రూములు ఇల్లు ఇస్తానని మోసం చేశాడని విమర్శించారు.దళిత బంధు ఎంతమందికి వచ్చిందన్నారు. బీసీబంధు గతేలేదన్నారు.వారి పార్టీ కార్యకర్తలకు ఒకరిద్దరికీ ఇచ్చి రాష్ట్రం మొత్తం ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు.తను రెండుసార్లు ముఖ్యమంత్రి అయి పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిండన్నారు. తన ఇంట్లో ఉన్న నలుగురికి నాలుగు ఉద్యోగాలు నాలుగు హెలికాప్టర్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల కోట్లు అప్పులు పెరిగాయని వాటికి వడ్డీలు కట్టడం కోసం మన సంక్షేమ పథకాలు ఇవ్వకుండా రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. అందుకే ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు.బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు వేరైనా వారంతా ఒకే ఎజెండా కింద పనిచేస్తారని, పూటకో కండువా మార్చుకుంటూ ఉంటారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఒక నిబద్ధతతో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలని అదే వేదికగా ప్రజా వాణి వినిపించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.గతంలో సిపిఎం పార్టీ నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గెల్పొందినప్పుడు మిర్యాలగూడ నియోజకవర్గం లోని అభివృద్ధి కార్యక్రమాలు చేశామని జన్మభూమి కార్యక్రమంలో అవార్డు కూడా వచ్చిందన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి, హాస్టల్ బిల్డింగ్స్, ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు, రోడ్లు, బ్రిడ్జిలు, సబ్ స్టేషన్లు, లిఫ్టులు, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.అందుకే సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను, అత్యధిక మెజార్టీతో మల్లు లక్ష్మీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,పారేపల్లి శేఖర్‌రావు కొలిశెట్టి యాదగిరిరావు కొదమగుండ్ల నగేష్ అనంత ప్రకాష్ సిరికొండ శ్రీను కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు, అనెగంటి మీనయ్య, ఎడ్ల సైదులు, కుంకు ఆదిలక్ష్మి ,మొగిలిచర్ల రుద్రమ్మ, కృష్ణవేణి, రాణమ్మ, రాములమ్మ కోదాటి సైదులు, గుర్రం ఏసు, మామిడి నాగసైదులు, కట్ట మధు, అల్వాల శ్రీధర్, మచ్చ సోములు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో హోరాహోరీ

- చివరి అస్త్రంగా తాయిలాల పంపిణీ
- ఓట్లకు వెలకడుతున్న అభ్యర్థులు
- ఆఖరిలో రూ.వెయ్యి నుండి రూ.3 వేల దాకా వెళ్లొచ్చనే అంచనా
- నేటితో ప్రచారం బంద్

ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. జిల్లాలో అభ్యర్థుల మధ్య హోరా హోరీగా ప్రచార పోరు కొన సాగుతోంది.ఈ సమయంలోనే ఓటర్లను ప్రభావితం చేసేందుకు పలు పార్టీల అభ్యర్థులు సంసిద్ధమవు తున్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓ వైపున ప్రచారం నిర్వహిస్తూనే.. మరోవైపున ప్రలోభాలకు తెరలేపుతున్నారు. ఓటర్లకు పంపిణీ చేసేందుకు డబ్బు ,మద్యం తదితర వాటిని గ్రామ, పట్టణ ప్రాంతాలకు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అడు గడుగునా తనిఖీ అధికారుల నిఘా ఉన్నప్పటికీ వాళ్ల కళ్ళు గప్పి ఓటర్లకు చేరవేసే పనుల్లో అభ్యర్థులు వున్నారు. మహిళలకు తాయిలాలను పంపిణీ చేసేందుకు సర్వసిద్ధం చేసు కుంటున్నట్టు తెలిసింది.

నవతెలంగాణ-సూర్యాపేట

తాయిలాలు పంపిణీకి ఏర్పాట్లు

నేటితో ఎన్నికల ప్రచారం ముగుస్తుండడంతో ఇక అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసే చివరి అంకానికి తెర లేపుతున్నారు.జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ,హుజూర్‌నగర్ నియోజక వర్గాలలో అభ్యర్థుల మధ్య పోటాపోటీ ప్రచార పోరు నెలకొంది. ఈ క్రమంలో పోలింగ్‌కు ఇంకా రెండురోజుల గడువు ఉన్న నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు చివరి అస్త్రంగా తాయిలాలు పంపిణీ చేసేందుకు పలువురు అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం.అయితే ఇప్పటికే గ్రామాలకు చేరిన నగదు, మద్యం ఇతర తాయిలాలను ఓటర్ల వద్దకు చేర్చేందుకు అభ్యర్థులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకున్నట్టు తెలిసింది. ఎన్నికల్లో ధనప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన అక్రమ రవాణాను అధికారులు నిరోధించలేక పోతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం,వరంగల్ సరిహద్దుల నుండి అక్రమంగా నగదు,మద్యం నిల్వలను వివిధ మార్గాల ద్వారా జిల్లాకు అక్రమంగా తరలిస్తున్నట్టు తెలుస్తుంది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి చివరి ప్రయత్నంగా అడ్డదారులు తొక్కు తున్నారు.ఇప్పటికే జిల్లాలో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు తాయిలాల పంపిణీలో దూకుడుగా వ్యవహరిస్తున్నారు.ఒక రకంగా నియోజక వర్గాన్ని ఆగమాగం చేస్తున్నారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా గతంలో మాదిరిగానే ఓటుకు రూ.వెయ్యి నుండి రూ.3 వేలు ఇచ్చేందుకు తమ దగ్గరి బంధువులు,స్నేహితులను ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎన్నికల పోలింగ్‌కు ఒకటి, రెండు రోజుల ముందు మాత్రమే డబ్బులు, మద్యాన్ని ఓటర్లకు పంపిణీ చేసేవారు. ప్రచార పర్వం ముగిసిన తర్వాత ఓటర్లకు తాయిలాల పంపిణీకి శ్రీకారం చుట్టే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం తీసుకుంటున్న చర్యలు తమకు ప్రతిబంధకంగా మారే అవకాశం ఉందని భావిస్తున్న అభ్యర్థులు ముందుగానే తాయిలాల పంపిణీకి సిద్ధపడుతున్నట్టు సమాచారం.

దగ్గరి వాళ్లతో డబ్బులు పంపిణీకి స్కెచ్

వార్డుల వారీగా పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పక్క నియోజకవర్గానికి చెందిన వారు, చుట్టాలు, బంధుమిత్రులు తదితరులను రంగంలోకి దింపి గుట్టు చప్పుడు కాకుండా డబ్బు పంపిణీ చేయడానికి రూట్ మ్యాప్‌లు సెట్ చేసుకుంటున్నారన్న బహిరంగ ఆరోపణలు జిల్లాలో నెల కొన్నాయి. ఇప్పటివరకు చేసిన ప్రచారం ఒక ఎత్తైతే తాయిలాల పంపిణీ మరో ఎత్తుగా అభ్యర్థులు భావిస్తున్నారు. అదేవిధంగా ఇంట్లో ఉండే ఓటర్ల సంఖ్యతో పాటు కుల సంఘాలు, యూనియన్లు లకు డబ్బు, మద్యం పంపిణీ చేయ నున్నారు. అదేవిధంగా క్లాస్ ఏరియాలలో బ్రాండెడ్ మద్యాన్ని పంపిణీ చేసేందుకుఏర్పాట్లు చేసుకుంటున్నారు.



పోలింగ్‌కు రెండు రోజులు మాత్రమే

ఎన్నికల పోలింగ్‌కు రెండు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉంది. నెల రోజుల నుంచి జిల్లాలో అభ్యర్థుల మధ్య నెలకొన్న ఎన్నికల సమరానికి నేటితో తెరపడనున్నది.అదేవిధంగా 30 వ తేదీన పోలింగ్ జరుగనున్నది.ఈ క్రమంలో తాము పంపిణీ చేయనున్న డబ్బు, మద్యం గెలుపుకు దోహదపడతాయని పలువురు అభ్యర్థులు భావిస్తున్నారు.ప్రధానంగా డబ్బులు తీసుకున్న ఓటర్లు తనకే ఓటు వేస్తారనే ధీమాతో అభ్యర్థులు ఉన్నారు.కాగా డబ్బులు తీసుకున్న ఓటు మాత్రం తమకే వేస్తారని ఇతర అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. గెలుపోటములను ప్రభావితం చేయనున్న ప్రాంతాల పై దృష్టిసారించిన అభ్యర్థులు వారి ఓట్లను రాబట్టుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఓటు విలువ 'యమ హాట్'గా మారనున్నది. ప్రధానంగా ఐదేండ్లకోమారు జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక, ఓటు వేయడం లో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

ప్రజా సమస్యలపై కొట్లాడేది ఎర్ర జెండా



- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలి
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- నల్లగొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షో

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. ఎలవేళలా ప్రజల పక్షాన నిలిచే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సోమవారం నల్లగొండ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గెలుపు కాంక్షిస్తూ నల్లగొండ పట్టణంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన బైకు ర్యాలీ బస్టాండ్, రామగిరి, శివాజీనగర్, రవీంద్రనగర్, హైదరాబాద్ రోడ్డు, క్లాక్‌టవర్, ఆర్‌పి రోడ్డు, పాతబస్తీ, దేవరకొండ రోడ్డు, ప్రకాశంబజార్ మీదుగా సాగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, గిరిజన, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్నదని సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. శాసన సభలో ప్రజా సమస్యలపై గళమెత్తి మాట్లాడేది కమ్యూనిస్టులే అన్నారు. శాసన సభలో కమ్యూనిస్టు సభ్యులు ఉంటే ప్రజా సమస్యలపై నిలదీయడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కొట్లాడటానికి అవకాశముంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ సభ్యులు స్వార్థప్రయోజనాలకు, కాంట్రాక్టుల కోసం కొట్లాడుతున్నారన్నారు. వారిని ఓడించి సీపీఐ(ఎం) నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. శాసనసభలో కమ్యూనిస్టు ప్రతినిధి ఉంటే ప్రజా సమస్యలను నిలదీయడానికి, ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కొట్లాడ్డానికి అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కూడా పోరాటం చేయడానికి అవకాశం లభిస్తుందని చెప్పారు. ఐదేండ్లుగా శాసనసభలో కమ్యూనిస్టులు లేరని, కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల అధికారపక్షం.. ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ప్రతినిధులు పరస్పరం నిందించుకుంటున్నారన్నారు. గడచిన ఇన్ని సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్యం కోసం నిలబడ్డ దాఖలాలు ఎక్కడ మచ్చుకైనా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల పక్షాన నిలబడే ఎర్రజెండాను ఆదరించాలనిన తెలంగాణ సాయుధ పోరాట గడ్డ నల్లగొండ నియోజక వర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర సిపిఎం కి ఉందన్నారు. ఎస్ ఎల్ బి సి సాధన, వరద కాలువ ఇలా అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేశామని, ప్రస్తుతం కూడా చేస్తూనే ఉన్నామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, కార్మికుల సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. కేరళ రాష్ట్రంలో లాగా రుణ విముక్తి చట్టాన్ని తీసుకువచ్చి రుణాలను మాఫీ చేయాలని కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, బీమా ఇవ్వాలని, నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం అన్ని రకాల పోరాటాలు చేయడానికి సీపీఐ(ఎం) సిద్ధంగా ఉందని చట్టసభల్లో పోరాడే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, నల్లగొండ, తిప్పర్తి, కనగల్లు ,మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, మాడుగులపల్లి మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, కనగల్లు మండల సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, ఇందుగుల సర్పంచ్ కన్నయ్య, మండల, పట్టణ ప్రజాసంఘాల నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, కొండ వెంకన్న, దండంపల్లి సరోజ, అశోక్ రెడ్డి, భీమగాని గణేష్, మధుసూదన్ రెడ్డి, కుర్తాల భూపాల్, అరుణ, సుల్తానా, ఉమాపాక లింగయ్య, గాద నరసింహ, బొల్లు రవీందర్, అక్రమ్, గోపాల్, నగేష్, జిల్లా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆత్మబంధువైతే... కాంగ్రెస్‌తో అన్ని బంద్

బీఆర్‌ఎస్‌తో కరెంటు వెలుగులు..కాంగ్రెస్‌తో చీకట్లు

బీఆర్‌ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



పోచంపాడు పేరుతో వరుసగా 6 సార్లు ఓట్లు వేయించు కుని రైతులను మోసం చేసిన మోసకారి దామోదర్‌రెడ్డి,కేసీఆర్ ఆత్మబంధువైతే..కాంగ్రెస్‌తో అన్ని బంద్ అవుతాయని బీఆర్‌ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలంలోని రామకోటితండాతో పాటు పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 30 ఏండ్ల దామోదర్‌రెడ్డి పాలనలో మంచినీళ్ళు లేవన్నారు. గ్రామాలలో బోరుబావులు, పట్టణ ప్రజలకు పాయకాన నీళు తాపించిన దుర్మార్గుడు ఆర్డీఆర్ అన్నారు. ఆయన చేసిన పాపం వల్ల రైతుల మోటార్లు కాలిపోయి వారి జీవితం అధోగతి పాలైందన్నారు. ఆడపడుచులు బిందెలతో ధర్నాలు చేస్తుంటే వాటిని తన్నుకుంటూ పోయిన పాపపు చరిత్ర ఆర్డీఆర్, ఆయన అనుచరులదన్నారు. సూర్యాపేటలో దామోదర్‌రెడ్డి పాలనలో కాంగ్రెస్ నాయకులు సైతం ఇల్లు కట్టుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. ఇక వ్యాపారులు తమ దుకాణాలను వదిలిపెట్టి పరారైన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. పేరుకు వైట్‌హౌస్ అయినా అక్కడ జరిగేది మాత్రం చీకటి పనులని ఆరోపించారు.పదేళ్లకిందే పనికిరాదంటూ సూర్యాపేట ప్రజలు అంగడికి కొట్టిన ఎద్దు మళ్లీ పులినంటూ ప్రజల్లోకి వస్తుందని చలోక్తులు విసిరారు. ఆ పులి ఎప్పుడో పిల్లి అయ్యిందన్నారు. పులులు, సింహాలు కాదు.. పులిమాటున పీక్కు తినడానికి కాచుకు కూర్చున్న నక్కలు,తోడేళ్లతో సూర్యాపేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.తన హయాంలో రూ.600 కోట్లతో వందలాదిరోడ్లను సూర్యాపేట నియోజకవర్గం నలుమూలల నిర్మించామన్నారు. తాను ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసి తీరుతానన్నారు.మంచి చేశానని అనుకుంటే ఆశీర్వదించండి. మీ వెంటే ఉంటా.. మీకు తోడై నిలుస్తానన్నారు.ఈ కార్యక్రమం బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే కులవృత్తులకు జీవం

ఆశీర్వదించండి ..అండగా ఉంటా

మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : గత పాలకుల హయాంలో కుంటుపడిన కులవృత్తులకు తిరిగి జీవం పోసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని పలు ఫంక్షన్‌హాళ్లలో జరిగిన విశ్వబ్రాహ్మణ, రజక సంఘం ఆత్మీయ సమ్మేళనాలలో ఆయన మాట్లాడారు. సృష్టికి ప్రతిసృష్టి చేసేది విశ్వకర్మలు అయితే రెక్కల కష్టమే జీవనం సాగిస్తూ సమాజ సేవకు పాల్పడుతున్న గొప్పతనం రజకులదన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, విశ్వకర్మ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని రజక, విశ్వబ్రహ్మణ సంఘాలు గతంలో అనేక పోరాటాలు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోకున్నా తమ ప్రభుత్వం అధికారికంగా వారి వర్ధంతులు,జయంతులను నిర్వహించిందన్నారు.రాబోయే ఎన్నికల్లో, విశ్వబ్రాహ్మణులు,రజకులు కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రజా పాలన కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

- ఆకాంక్షతో ఏర్పాడిన రాష్ట్రంలో ఆ అకాంక్ష అమలు కావడం లేదు
- త్రిబుల్‌ఆర్ పక్షాన కాంగ్రెస్ పోరాటం
- కుంభంను గెలిపించుకోవాలి
- కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ఫామ్ హౌస్ పాలన పోయి ప్రజా పాలన కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం సోమవారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశం విజయవంతంగా జరిగింది. అశేష ప్రజానీకం ప్రియాంకకు ఘనస్వాగతం పలికింది. జిల్లా కేంద్రంలో వినాయచౌరస్తా వద్ద జరిగిన సభలో ప్రియాంక తెలుగులో మాట్లాడారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి అంటూ పదే పదే తెలుగులో ప్రసంగించారు. జై తెలంగాణ అంటూ తెలుగులో నినదించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. 'మీరు చూపించిన అభిమానానికి ధన్యవాదాలు. కేసీఆర్ మీకు ఉద్యోగాలు ఇచ్చాడా. కేసీఆర్ కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చాయి. మీకు ఉద్యోగాలు కావాలా?. బీఆర్‌ఎస్‌ను తప్పించండి మీకు ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి'అని కోరారు. త్రిబుల్ ఆర్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భువనగిరి నియోయోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గులాబీ పార్టీ నేతలు విలాసవంతమైన భువంతుల్లో నివసిస్తున్నారని ప్రియాంక అన్నారు.. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రియాంక వివరించారు. తెలంగాణ కోసం ఎంతోమంది తమ రక్తాన్ని, ప్రాణాన్ని దారపోసారని, తల్లి సోనియా గాంధీ తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే నేడు ఎట్లా ఉందో మీరే అర్థం చేసుకోవాలన్నారు.



పోరాటాలగడ్డ చరిత్రను మరవదు

కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటానికి నాంది పలికిన పోరాటాల గడ్డ మొదటి ఆంధ్ర మహాసభ జరిగిన ఈ నెల పోరాటాలను చరిత్రను మరో వద్దని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ ప్రారంభమైన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు .కొమ్మిడి నరసింహారెడ్డి ఎలిమినేటి మాధవరెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటివారు ఇక్కడ పేరెందుకు నిన్న నేతలు అని పేర్కొన్నారు వాళ్లు ప్రజల కోసమే పని చేశారని వివరించారు. అలాంటి గొప్ప నాయకులు పుట్టిన ప్రాంతంలో పైల శేఖర్ రెడ్డి వారి అడుగుజాడల్లో నడవడం లేదన్నారు. సుమారు 42 సంవత్సరాలుగా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడ్డదన్నారు,బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో పేదవాళ్లకు ఇల్లు రాలేదన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. ఏరియా ఆసుపత్రిలో 100 పడకల ఆసుపత్రి మండలంలో 25 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయలేకపోయారని తెలిపారు . భువనగిరి బస్టాండుకు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఘోరంగా విఫలమైనారని తెలిపారు. అతనికి ప్రజా సమస్యల పైన అవగాహన లేదన్నారు. బిఆర్‌ఎస్ కు ఎన్నికలలో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఎప్పుడూ ఉంటానాని కుంభం అని పేర్కొన్నారు. ఈ కార్నర్ సభలో డీసీసీ అధ్యక్షులు ఆడపు సంజీవరెడ్డి పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, చల్లగురుగుల రఘుబాబు, బెండ బాలరాజ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్, నరసింహ, ప్రదీప్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు.సోమవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహిళా నాయకురాళ్ల వారసురాలిగా తనను ఆదరించి అత్యధికమెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్మిక, కర్షక, పేద, మధ్యతరగతి,రైతులు, రైతు కూలీల, మహిళల హక్కుల కోసం ఎర్రజెండానే పోరాడుతుందన్నారు.అలాంటి ఎర్రజెండా పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపిస్తే పేదల వాణి మరింతగా బలపడుతుందన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి లు చేసిన అభివృద్ధి తప్ప మరేమీ లేదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఈ ప్రాంతవాసులు కమ్యూనిస్టులను ఎప్పుడూ ఆదరిస్తున్నారని, ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, కొలిశెట్టి యాదగిరిరావు, కొదమగుండ్ల నగేశ్, సిరికొండ శ్రీను, పాతూరి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకన్న, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, అనుగంటి మీనయ్య, ఎడ్ల సైదులు ,ఏసు, సత్యవతి, లింగమ్మ, కాసాని వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి గాదరికిశోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్ల వెంకట్‌రాములు,తుంగతుర్తి గ్రామ వార్డు సభ్యురాలు మద్దెల సరిత, అన్నారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు చేరారు. మోత్కూరు మున్సిపల్ 6వ వార్డుకి చెందిన కాంగ్రెస్ నాయకులు కందుకూరి నర్సయ్య, బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు గజ్జెల్లి యాదగిరి, కందుకూరి సాయిలు,



పందుల నరేష్, కొంపల్లి యశోబ్ చేరారు.వారికి గాదరి గులాబీకండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గాదరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమపథకాలను కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ప్రతిగడపకు ప్రభుత్వసంక్షేమఫలాలు అందాయని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.తుంగతుర్తిలో అధికమెజార్టీతో గులాబీజెండా ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గానుబండ గ్రామ సర్పంచ్,సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు నల్లు రాంచంద్రారెడ్డి, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు సూర్య ప్రకాష్, దుర్గయ్య, పోలేపాక సోమయ్య పాల్గొన్నారు.

డిసెంబర్ 4 వరకు 144 సెక్షన్ అమలు

- ఇతరులు స్థానికంగా ఉండరాదు
- నేటి నుండి 30 వరకు, కౌంటింగ్ రోజు మద్యం దుకాణాల బందు
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి అపూర్వరావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగుండా పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు శాంతి యుత వాతవారణంలో నిర్వహించడానికి పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీస్ సిబ్బందిని నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి తరలించడం (డిప్లయ్) చేయడం జరుగుతుందని తెలిపారు.నేటి సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 4వ తేదీ (సోమవారం) ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులతో ఉండడం నిషేదం అని తెలిపారు.పోలీంగుకు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని పేర్కొన్నారు. ఇతర నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదని పేర్కొన్నారు. లాడ్జి లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీ ల వారు నేటి 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పటల్ కు మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలని తెలిపారు. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలనని సూచించారు.మద్యం దుకాణ యాజమానులు టోకెన్ విధానంలో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు, వ్యక్తు లకు మద్యం అమ్మితే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఓటింగ్ నేపద్యంలో నేటి సాయంత్రం 5 గంటల నుండి ఈనెల 30వ తేదీ వరకు అదే విధంగా కౌంటింగ్ రోజైనా డిసెంబర్ 3 వరకు వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు మూసి వేయాలని ఆదేశించారు. నేటి నుండి డిసెంబర్ 4 ఉదయం 6 గంటల వరకు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

కార్తీకమాస పౌర్ణమి.. కిక్కిరిసిన దేవాలయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్,హిల్ కాలనీలోని పలు దేవాలయాలు సోమవారం ఉదయం తెల్లవారుజామునుండి భక్తులతో కిటకిటలాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి శివకేశవనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా పైలాన్ కాలనీ వి.ఐ.పి పుష్కరఘాట్ వద్ద నున్న శివాలయంలోసుధాకర్ శాస్త్రి, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీపాదశాస్త్రి, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాధాకృష్ణమమాచార్యులు ప్రత్యేక సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చింతపల్లి: కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం చింతపల్లి మండలంలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ రహదారిలో వింజమూరు గ్రామంలో ఉన్న కలియుగ హరహర వెంకటేశ్వర స్వామి, శివాలయంలో, చింతపల్లి సాయి సన్నిధిలో, కురుమేడు శివాలయంలో, మాల్, గోడకొండ శివాలయంలో అన్ని దేవాలయాల్లో జనాలతో శివనామ స్వరం మార్మోగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అనంతరం దేవాలయాలు నివాళులర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం వలన మానసిక ఉల్లాసం ఉంటుందని పలువురు తెలిపారు.

కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పైలాన్ కాలనీలోని బీసీ కాలనీ నుండి పిల్లర్ వరకు స్థానిక ఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో సోమవారం ఐటిబిపి కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిగేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు. సోషల్ మీడియాలో విద్వేశాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికలకు ఎలాంటి విఘాతం కలుగకుండా శాంతియుతంగా జరిగేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సమ్మెట బజార్, బొడ్రాయి బజార్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నకిరేకల్ నుండి సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే లేని అసెంబ్లీ పూజారిలేని దేవాలయం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సకుంట్ల నరసింహ, ఏర్పుల రాజేశ్వర్, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, ఏర్పుల సైదులు, రవి, వెంకటమ్మ పాల్గొన్నారు.

డోర్ టు డోర్ ప్రచారానికే అనుమతి

నేడు సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమలు
జిల్లా ఎన్నికల అధికారి అర్వి కర్ణన్
నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, పోలింగ్ రోజున ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు ను వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి అపూర్వ రావుతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో డోర్ టు డోర్ తప్ప ఎటువంటి ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నేడు సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమలు లో వుంటుందని, 5 గురు కంటే ఎక్కువ మంది గుమి కూడడం, ప్రచారం చేయడం కానీ చేయరాదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభలు, సమావేశాలు, మైక్ ప్రచారం నిర్వహించ వద్దని తెలిపారు.

ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు..

ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 5 చొప్పున మహిళా పోలింగ్ సిబ్బంది నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 30 పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గం లో 5 చొప్పున ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గం లో ఒకటి చొప్పున పిడబ్ల్యుడి పోలింగ్ సిబ్బంది నిర్వహించే ఆరు నియోజకవర్గాల్లో 6 పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గం లో ఒకటి చొప్పున అరు నియోజకవర్గాల్లో 6 యువత నిర్వహించే యూత్ పోలింగ్ కేంద్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో 556 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, దేవరకొండ నియోజకవర్గం లో 13 షాడో పోలింగ్ కేంద్రాలు, మును గొడ్ నియోజకవర్గంలో 9 మొత్తం 22 షాడో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మెడికల్ కిట్,వాలంటీర్స్, ట్రాన్స్పోర్ట్, క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపారు.

జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, రిటర్నింగ్ అధికారి కార్యాలయం లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి పిర్యాదులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి వెబ్ క్యా స్టింగ్, వాహనాల ను జి.పి.ఎస్ ద్వారా పర్యవేక్షణ, కమ్యునికేషన్ పిఓలు,సెక్టార్ అధికారుల మధ్య పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గం లో డిఅర్సి సెంటర్‌ల నుండి ఈవియంల డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ అనంతరం రిసెప్షన్ నుండి తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పలపల్లి గోదాంకు పోల్డ్ ఈవియంలు పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్‌రూంలకు తరలింపు చేయనున్నట్లు తెలిపారు.

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి..

శాసన సభ సాధారణ ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు, పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున నవంబర్ 29, 30 తేదీల్లో దిన పత్రికలలో(ప్రింట్ మీడియాలో)రాజకీయ ప్రకటనల ప్రచురణకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేసిందని ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన సభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలని అన్నారు.పోలింగ్ రోజు నవంబర్ 30 వ తేదిన,పోలింగ్ కు ముందు రోజు నవంబర్ 29 వ తేదిన ప్రింట్ మీడియా లో ప్రకటనలు జారీ చేయాలనుకుంటే మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి (ప్రీ సర్టిఫికేషన్) పొందాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఇవ్వదలిచిన ప్రకటన కాపీ,సారాంశాన్ని జత చేసి నిర్ణీత నమూనా లో ప్రకటన ప్రచురణ తేదీ కి రెండు రోజుల ముందు ఎంసిఎంసి కి దరఖాస్తు చేసుకుంటే ఎంసిఎంసి కమిటీ పరిశీలించి అనుమతి జారీ చేస్తుందని తెలిపారు.పోటీ చేస్తున్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు, మీడియా ఈ విషయాన్ని గమనించి ఎంసిఎంసి అనుమతి తర్వాతే నవంబర్ 29, 30 తేదీల్లో రాజకీయ ప్రకటనలు ప్రింట్ మీడియాలో ప్రచురించాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను చూసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చమటలు పడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. 60 ఏళ్ల పాలనలో 69 వేల కోట్ల అప్పు ఉంటే కేవలం పదేండ్ల కాలంలో ఆరు లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పూజర్ల శంభయ్య, చెవుగోని రజిత శ్రీను, వ్యాసారపు వెంకన్న, పన్నాల శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంపై తప్పుడు నిరాధార అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, నాయకులు చెరుకు సుధాకర్, దూదిమెట్ల బాలరాజుపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు నకిరేకల్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పూజర్ల శంభయ్య గారు, ఎన్నికల ఏజెంట్, సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, న్యాయవాది సైదులు యాదవ్, నాయకులు మహేందర్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ

అరచేతిలో ప్రచారం జోరు

సోషల్ మీడియాలో అభ్యర్థుల ఎలక్షన్ వార్
తెల్లవారకముందే మెసేజీలు,
ఫోటోలు, వీడియోలు
అన్ని పార్టీలది ఇదే దారి
ప్రతి అభ్యర్థికి ప్రత్యేక బృందాలు
నవతెలంగాణ-బొమ్మలరామారం

శాసనసభ ఎన్నికల ప్రచారం జిల్లాలో ఊపందుకుంది.అభ్యర్థులు విజయం కోసం ఊరువాడ తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో కూడా జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా మనుషులను నియమించుకుంటున్నారు. ఎప్పుడుకప్పుడు ప్రచారం ఫోటోలు, వీడియోలు, అప్ డేట్ చేయిస్తున్నారు.ప్రచారంలో మాట్లాడిన అంశాలను టెక్స్ట్ మెసేజ్ పోస్ట్ చేస్తున్నారు. గతంలో సోషల్ మీడియాలో గ్రూప్ లలో సభ్యులు పరిమితి సంఖ్య 1,200 వరకు చేర్చుకునే వెసులుబాటు ఉంది. ఇలా అనేక గ్రూపులను క్రియేట్ చేస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. చేరికల విషయాన్ని బిగ్ బ్రేకింగ్ న్యూస్ అంటూ. ఫోటోలు, వీడియోలు, మ్యాటర్ ఆకట్టుకునే విధంగా గ్రూపులో అప్ లోడ్ చేస్తున్నారు. ఇలా నిత్యం సెల్ ఫోన్లలో అభ్యర్థులు ప్రచారం ఊపందుకుంటోంది.

క్షణంలో సమాచారం

గతంలో నాయకులు ఎక్కడైనా ప్రచారం చేస్తే మరుసటి రోజు పత్రికలు, టీవీలో కనిపించేది. ఇప్పుడు సోషల్ మీడియాను ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. తమ నేతలు ఎక్కడికి వెళితే అక్కడ నుంచే లైవ్ ద్వారా చూపిస్తున్నారు. హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఫలితం సాధించవచ్చున్నానుడి ఎన్నికల సమయంలో సోషల్ మీడియా ద్వారా రుజువు అవుతుంది.

నెట్ డాటా.. చార్జింగ్ గోవిందా

ఉదయం కోడి కూత కూయకముందే సెల్ ఫోన్ లోని గ్రూపులో వచ్చే మెసేజ్ లతో నిద్రలేవాల్సి వస్తుంది.ఓ దిక్కు ఉదయాన్నే ప్రచారం రథాలు, మారుమోగుతున్నాయి.ఆయే గ్రూపులో వందలాది పోస్టులు వస్తున్నాయి. ఓ పక్క నెట్ డాటా ఖర్చు కావడంతోపాటు మరోపక్క చార్జింగ్ గోవిందా అంటుంది.ఉదయం పోయామంటే రాత్రి వరకు ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుందని జనాలు వాపోతున్నారు.గ్రూపులో ఒకే అంశంపై పదుల సంఖ్యలో ఫోటోలు పెట్టడం, వాటిని మరొకరు ఫార్వర్డ్ చేయడంతో విసుగు తెప్పిస్తుందని పేర్కొంటున్నారు.ఎంత విసుగు వచ్చినా ఏదైనా కామెంట్ చేస్తే ఎక్కడ ఏ నాయకుడు ఏమనుకుంటాడో అని సదురు వ్యక్తులు గమ్మున ఉంటూ గ్రూప్ లో నుండి లెఫ్ట్ కాకుండా భరిస్తున్నారు.



జర జాగ్రత్త

సోషల్ మీడియా పై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక నిగా ఉంచింది. ఎన్నికల ప్రవర్తన నియమావళికలోబడే పోస్టులు పెట్టాలని సృష్టించేసింది. ఇందుకు స్వచ్ఛంద నైతిక నియమావళి రూపొందించారు.ఇష్టమెచ్చినట్లు రాతలు రాసి ఫోటోలు పెడితే ఎవరైనా అభ్యంతరం చెబితే ఇరుక్కునే ప్రమాదం ఉంది. ప్రత్యర్థులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం అసభ్య పదాలను ఉపయోగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగతంగా కించపరిచే పోస్టులకు దూరంగా ఉండాలి.ప్రత్యర్థి పార్టీల నేతలపై దూషణలకు దిగడం చట్టరీతే నేరం.తన పరువుకు భంగం కలిగినప్పుడు అవతలి వ్యక్తి పరువు నష్టం దావా వేసే అవకాశం ఉంది రుజువైతే జరిమానితో పాటు జైలు శిక్ష తప్పదు.

హద్దులు దాటితే చర్యలు
బొమ్మలరామవరం ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

సోషల్ మీడియా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది. సోషల్ మీడియా గ్రూపులో వచ్చే పోస్టులకు అడ్మినిదే బాధ్యత. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టిన, ఇతరులకు షేర్ ఫార్వర్డ్ చేసిన, లైక్ కొట్టిన చర్యలు తప్పవు. తప్పుడు వ్యాఖ్యలు, రెచ్చగొట్టేలా ఆరోపణలు చేయడం చట్టరీతే నేరం. ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని సమాచారం డయల్ 100 కి కాల్ చేసి ఇవ్వాలి. సోషల్ మీడియా పై జిల్లా సోషల్ మీడియా యూనిట్ ఆధ్వర్యంలో నిఘా ఉంటుందని అన్నారు

ఎక్కువ ఇచ్చిన వారికే ఓటు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

వైపు ఓటర్ల నాడి దొరకక అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు మాత్రం ఓటర్లు ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికే ఓటు అన్నట్టుగా ఉన్నట్టు తెలుస్తుంది.ఈ పార్టీ లేదు ఆ పార్టీ లేదు ఎవరు గెలిచి మమ్మల్ని ఉద్ధరించింది లేదు.ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని వారు సంపాదించుకోవాల్సిందే అంటున్నారు.రాజకీయాలను వ్యాపారంగా మార్చేశారు. ఇప్పుడే కదా మాకు వారు డబ్బులు ఇచ్చేది అంటూ ఓటర్లు బహిరంగంగానే మాట్లాడుతున్న పరిస్థితి గ్రామాల్లో కనబడుతుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇబ్బడి ముబ్బడిగా ఖర్చుపెట్టిన ఆయా పార్టీల అభ్యర్థులు సాధారణ ఎన్నికల్లో ఖర్చులు తగ్గించేశారు. ఉప ఎన్నికల్లో డబ్బుల ఆశకు అలవాటు పడ్డ ఓటర్లు ఎవరికి ఇస్తే వారికే ఓటు అన్నట్టుగా ఉంటున్నారు.గతంలో ఒక పార్టీ వారు మరో పార్టీ వారి గడప తొక్కేవారు కాదు.పార్టీ మీటింగ్ లకు సైతం పిల్వక పోతుండే. పైసలు పంచడనేదే లేకపోతుండే. అప్పట్లో ఓటర్ కు పైసలు పంచితే తప్పు పట్టేవారు. మీడియా వాళ్లకు వార్తలు అయ్యేవి.ఇప్పుడు పైసలు పంచకపోతేనే ప్రజలు రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చింది. పైసలు ఇచ్చేవరకు ఓట్లు వేయమనే స్థాయికి ఓటర్లు వచ్చారు. అందుకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు రోడ్డెక్కి నిరూపించారు.ఇప్పుడు అప్పటి రోజులు పోయాయి.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు ఊరు మహిళలు కలిసికట్టుగానే వెళ్తున్నారు.ఎవరిచ్చినా వద్దనడం లేదు. అన్ని పార్టీల అభ్యర్థుల కాడ డబ్బులు తీసుకుంటున్నారు.ఒక ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే సొంత పార్టీ అనుకున్న వారికి రెండుఓట్లు వేసి డబ్బులు తీసుకున్నందుకు అవతల పార్టీ వారికి చెరో ఒకటి చొప్పున వేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇదే పద్ధతికి పాల్పడినట్లు ఆరోపిస్తున్నారు.ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్లు వేసిన అప్పటినుంచి ఓటర్లకు ఏమి ఇచ్చింది లేదు. లీడర్ ధర లీడర్‌కే క్యాడర్ ధర క్యాడర్ కే నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతుంది. క్యాడర్ ను తన వెంట తిప్పుకొని జేజేలు కొట్టించుకున్నందుకు బూతుకు ఇంత అని ధర నిర్ణయించి ఇస్తున్నట్టు తెలుస్తుంది. ఓటరు మాత్రం ఆయా పార్టీల లీడర్ల,క్యాడర్లపై గుసగానే ఉన్నట్లు తెలుస్తుంది. మునుగోడు నియోజకవర్గంలో స్త్రీ పురుషులతో కలుపుకొని మొత్తం 2,48,474 మంది ఓటర్లు ఉన్నారు. 39 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ(ఎం)ల మధ్య చతుర్ముఖ పోటీ ఉంటుంది. చతుర్ముఖ పోటీలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి,బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు నువ్వా నేనా అనే పరిస్థితుల్లో ఉన్నారు. ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతో మాత్రమే బయట పడతారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 97006 ఓట్లు వచ్చాయి. బీజేపీ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 86697 వేల ఓట్లు పోలయ్యాయి.కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి23906 ఓట్లు పోలయ్యాయి.ఈ ఎన్నికల్లో గెలుపొందాల్సిన అభ్యర్థుకి సుమారుగా 1 లక్ష ఓట్లు రావాల్సి ఉంటుంది.అందుకు అభ్యర్థులు పాట్లు పడక తప్పదు.ఎదుటి వ్యక్తి ఎంత ఇస్తారో అని అంచనా వేయలేకపోతున్నారు.ఓటరుకు ముందు డబ్బులు ఇచ్చిన వ్యక్తిని బట్టి వెంటనే మరో అభ్యర్థి కొంత ఎక్కువ ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది.డబ్బుల రాజకీయాలకు ఎప్పుడు తెర పడనుందోనని ప్రజాసేవ చేయాలనుకున్న ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారు.

సకల జనుల సమస్యల పరిష్కారం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం : జానారెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



తెలంగాణ రాష్ట్రంలో సకల జనుల సమస్యల పరిష్కారం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ,హిల్ కాలనిలో తనయుడు కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి జయవీర్ రెడ్డి తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,తిరుమలకొండ మోహనరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ..ప్రజా శ్రేయస్సు, ప్రగతికి నమూనాల తెలంగాణని తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సిద్ధంగా ఉందని సుపరిపాలన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి, వెనుకబడిన తరగతుల సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వాని పాటు పడే ప్రభుత్వాన్ని ఎన్ను కోవాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ రెడ్డి మాట్లాడుతూ... సాగర్ నియోజకవర్గంలో ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన కుందూరు జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని.మారు మూల గిరిజన తండాలకు రోడ్లు, కరెంట్ సౌకర్యంతో పాటు 34 వేల ఇళ్ల, 2 లక్షల ఎకరాలకు సాగునీరు, 1048 కిలోమీటర్ల రహదారుల నిర్మాణంతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్టు మా వద్ద లెక్కలతో సహ ఉన్నాయని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్ రావు, ఈర్ల రామకృష్ణ,ఆదాసు నాగ రాణి,కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి,ఉంగరాల శ్రీనివాస్,రామకృష్ణ రెడ్డి,సుమన్,నరసింహారావు, బాలాజీ,జంగయ్య, తదితరులున్నారు.

బీర్ల గెలుపుతోనే ఆలేరు అభివృద్ధి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేరు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఉప సర్పంచ్ యనగంట్ల వీరేశం అన్నారు.సోమవారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు..రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలిపు ఖాయమని అన్నారు..రాష్ట్రంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామని. ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ గెలి స్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం సాయికుమార్ గౌడ్,యనగంట్లరవి, మైలారం మహేష్, నరేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బేగంపేటలో ఎమ్మెల్యే గొంగిడి కూతురు ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట



ఎమ్మెల్యే కూతురు హర్షిత సోమవారం రాజాపేట మండలం బేగంపేటలో టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు హర్షిత కారు గుర్తుకు ఓటు వేయమని ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ మాట్లాడుతూ హర్షిత రాకతో ఇంటింటా ప్రచారం కావిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలతో పాటుగా మన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత గత పది సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఓటర్ కు విన్నవిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హర్షిత ప్రచారంతో బేగంపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి మరింత ఊపునిచ్చి కారు గుర్తుకు ఎక్కువ శాతం మెజారిటీ వస్తుందన్నారు. సర్పంచ్ పంబ కరుణాకర్ ఎంపీటీసీ లేగల శ్రీలత మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి మండల టిఆర్ఎస్ అధ్యక్షురాలు బాల లక్ష్మి ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి నీల బాలకృష్ణ లీగల బాలకిషన్ మంత్రాల సుమన్ సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చిగురు గణేష్ నాగారం ప్రశాంత్ దేవనపల్లి గణేష్ గౌడెల్లి రాజేష్ కూతురు హరీష్ తోట సత్యలక్ష్మి జగదీప్ అంబాభాయ్ దేవనపల్లి రాజు,తోట శశి తదితరులున్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి బిఆరెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పహిల్వాన్ పురంలో గౌడన్నను ఓటు అడిగి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30 న జరుగుతున్న ఎన్నికల్లో శేఖర్ రెడ్డి కి అత్యధిక ఓట్లు వేయాలని, భువనగిరి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చలువతో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఈ ప్రాంతంలో మిగిలిపోయిన అభివృద్ధిని పూర్తి చేస్తారని అన్నారు.మండలంలోని వేములకొండ, ఎం తుర్కపల్లి, చిత్తపురం, వివిధ గ్రామాలలో స్థానిక నాయకులు శేఖర్ రెడ్డి గెలుపుకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తుమ్మల వెంకట్ రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎలిమినేటి జంగా రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, గడ్డమీది ధనుంజయ్య, పచ్చిమట్ల మల్లేష్, బందారు రాజు, బందారు శ్రీనివాస్, రమేష్, అంబటి మోహన్, లింగ్ స్వామీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, నియోజకవర్గంలోని మోటకొండూరు మండలంలో ని తేరాల గ్రామంలో, యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. 33 వేల రూపాయల విలువైన మద్యం పట్టుబడిందని ఆలేరు ఎక్సైజ్ సిఐ టి . దీపిక సోమవారం విలేకరులకు తెలిపారు. రెండు కేసులలో 30 లీటర్ల మద్యం సీజ్ చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు, వి.నందిని, సి.మల్లేష్, సిబ్బంది, సెమీ కుమార్, కానిస్టేబుళ్లు వి కిమ్యా నాయక్, పి బాలరాజు, చిన్న రంగయ్య, ఇమామ్, విజయలక్ష్మి, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

చాయ్ చేస్తా.. ఓటు అడుగుతా

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎన్నికల నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసంఓటర్లు తమదైన శైలీలో ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారు. బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. భారీ మెజారిటీతో ఐలయ్యను గెలిపించాలని.గ్రామంలోని చాయ్ హోటల్లో వద్ద టీ చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు వినూత్నంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గోపికృష్ణ,చంద్రం, ఉపేందర్,శ్రవణ్,వినోద్, నరసింహ, అభిషేక్, ఈశ్వర్, సాయి, భూపాల్, బాలకృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.